# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 333, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -06 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్న ప్రధాని మోదీ



ఢిల్లీ: తమిళనాడులో నూతనంగా నిర్మించిన పంబన్ బ్రిడ్జిని 6వ తేదీన (ఆదివారం) ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. రామేశ్వరం-తాంబరం మధ్య రాకపోకలు సాగించే విధంగా సముద్రంలో ఈ వంతెనను నిర్మించారు. బ్రిటిష్ హయాంలో నిర్మించిన వంతెన మరమ్మతులకు గురి కావడంతో దాని స్థానంలో కేంద్రం నూతన వంతెనను నిర్మించింది. వంతెన నిర్మాణం ఇటీవల పూర్తి కావడంతో ప్రధాని మోదీ చేతుల మీదుగా రేపు ప్రారంభించనున్నారు.

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం



### మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'శ్రీలంక మిత్ర విభూషణ'

ప్రధాని మోదీకి అందజేసిన అధ్యక్షుడు అనుర కుమార

మూడు రోజుల పర్యటన కోసం శ్రీలంక వెళ్లిన ప్రధాని మోదీ

## ప్రతి నియోజకవర్గంలోనూ వంద పడకల ఆసుపత్రి ఏపీ సీఎం చంద్రబాబు



- వైద్య ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- వర్చువల్ విధానంలో ప్రాథమిక సేవలు అందేలా చూడాలన్న సీఎం
- ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని ఆదేశం

## వక్ఫ్ బిల్లు త్వరలోనే చట్టంగా మారుతుంది



రైల్వే, డిఫెన్స్ తర్వాత ఎక్కువ భూమి వక్ఫ్ దగ్గర ఉంది

కేవలం వక్ఫ్ బోర్డుకు సంబంధించి మాత్రమే సవరణలు చేశారని వెల్లడి

వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించారన్న ఏపీ బీజేపీ చీఫ్

అమరావతి: పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు త్వరలోనే చట్టంగా మారుతుందని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి అన్నారు. అప్రజాస్వామికంగా వక్ఫ్ బిల్లు తెచ్చారని సోనియాగాంధీ అన్నారని...

మిగతా 2లో

## ఇప్పుడు దేశంలో జనాభా పెరగడం చాలా అవసరం

- అప్పట్లో కుటుంబ నియంత్రణ పాటించాం
- ఇప్పుడు జనాభా వృద్ధి ఎంతో ముఖ్యమైన అంశం అని వివరణ
- లేకపోతే, రాబోయే రోజుల్లో వృద్ధుల సంఖ్య పెరిగిపోతుంది
- జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.



ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు: చంద్రబాబు

జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు

ఉమ్మడి కృష్ణా జిల్లా: ఉమ్మడి కృష్ణా జిల్లా నందిగామ నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అప్పట్లో పరిస్థితుల దృష్ట్యా కుటుంబ నియంత్రణ పాటించమన్నామని, ఇప్పటి పరిస్థితుల నేపథ్యంలో దేశంలో జనాభా పెరగాల్సి అవసరం చాలా ఉందని అన్నారు. లేకపోతే, రాబోయే రోజుల్లో దేశంలో వృద్ధుల సంఖ్య పెరిగిపోతుందని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పుడు ఇదే సమస్యగా ఉందని తెలిపారు. వృద్ధుల సంఖ్య ఎక్కువగా ఉండే దేశాల్లో ఉత్పాదకత తగ్గిపోతుంటుందని వివరించారు. జనాభా వృద్ధి చెందడం అత్యంత ముఖ్యమైన అంశం అని స్పష్టం చేశారు. దేశంలో రెండో తరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. పర్యటించారు. అక్కడ నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. "రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ

మిగతా 2లో

## వైఎస్ జగన్ అనంతపురం పర్యటన ఖరారు

### ఫ్యాక్షన్ రాజకీయాలకు బలైన పార్టీ కార్యకర్త కురుబ



అనంతపురం: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా పర్యటన ఖరారైంది. ఫ్యాక్షన్ రాజకీయాలకు బలైన పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆయన జిల్లాలో పర్యటించను న్నారు. ఈ నెల 8వ తేదీన ఆయన పాపిరెడ్డిపల్లి గ్రామానికి వస్తారని

మిగతా 2లో



## రాహుల్ గాంధీ ఖామోష్.. ప్రియాంక గాంధీ డుమ్మా

- దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారు
- రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారు

## కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తోంటేమోదీ ఫ్లెక్సీలను వారు చించేస్తున్నారు

### మోదీతో భేటీ అయిన బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మొహమ్మద్ యూనస్

- బియ్యానికి మోదీ ప్రభుత్వమే డబ్బులు ఇస్తోందన్న బండి సంజయ్
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెప్పినా అవి మోదీ బియ్యమేనని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి ఫొటో పెట్టుకుంటే అభ్యంతరం లేదన్న బండి సంజయ్



హైదరాబాద్: సన్న బియ్యం పంపిణీకి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంటే, ఇక్కడ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలను చింపడం దారుణమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోన్న బియ్యానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే నిధులను

మిగతా 2లో

## జగ్జీవన్ రామ్ సేవలు మహోన్నతమైనవి

జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకున్న కేసీఆర్

కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని కితాబు

దేశానికి ఎంతో సేవ చేశారన్న కేసీఆర్



హైదరాబాద్: బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని కొనియాడారు. చిన్ననాటి నుంచే వివక్షను ఎదుర్కొన్న

మిగతా 2లో

# చంద్రబాబు పిలుపుతో పీ4కి అనూహ్య స్పందన..

## . ముందుకువచ్చిన ప్రసాద్ సీడ్స్ అధినేత

- కొమ్మమూరు ఎత్తిపోతల పథకానికి ప్రసాద్ సీడ్స్ రూ. 10 కోట్ల విరాళం
- 5,315 ఎకరాలకు సాగునీరు, తాగునీటి సమస్య పరిష్కారం
- త్వరలో డీపీఆర్ సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని అధికారులకు సీఎం ఆదేశం



అమరావతి: పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన 'పీ4' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. పేదలకు సహాయం చేసేందుకు సంపన్నులు, పారిశ్రామికవేత్తలు ముందువస్తున్నారు. ఈ క్రమంలో, చంద్రబాబు పీ4 పిలుపును అందుకుని గుంటూరు జిల్లాకు చెందిన ఒక పారిశ్రామికవేత్త తన సొంత నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడానికి ముందుకు వచ్చారు. కాకుమాను మండలంలోని రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కాలువ ద్వారా నీటి సౌకర్యం ఉన్నప్పటికీ, చివరి భూములకు నీరు చేరడం లేదు. ఈ ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తే రైతుల కష్టాలు తీరుతాయని భావించిన ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్, పీ4 కార్యక్రమానికి స్పందించి తనవంతు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ప్రసాద్ సీడ్స్ చైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తమ ఆలోచనను తెలియజేశారు. కొమ్మమూరు ఎత్తిపోతల పథకం

## భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల ఎదుట లొంగిపోయిన 86 మంది మావోయిస్టులు

- మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో లొంగుబాటు
- లొంగిపోయిన వారికి రూ. 25 వేల చెక్కు అందజేత
- ఇటీవల కాలంలో 203 మంది మావోయిస్టుల లొంగుబాటు
- ప్రభుత్వ సహాయం అందుకోవాలని ఐజీ పిలుపు




భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ప్రయత్నాలు ఫలించాయి. మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ చేయూత' ఫలితాలను ఇస్తోంది. ఈ ఆపరేషన్ నేపథ్యంలో, ఏకంగా 86 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో బీజాపూర్, సుక్మా జిల్లాలకు చెందిన మావోయిస్టులు కూడా ఉన్నారు. లొంగిపోయిన వారిలో 20 మంది మహిళా మావోయిస్టులు, 66 మంది పురుషులు ఉన్నారు. గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 66 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా,

మిగతా 2లో

## బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరు

- మావోయిస్టులు ఆయుధాలు వీడండి.. బస్తర్‌లో అమిత్ షా
- మార్చి 2026 నాటికి నక్సల్ సమస్య అంతమవుతుంది
- కొనసాగుతున్న అనంత్ అంబానీ పాదయాత్ర



ఢిల్లీ: మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడలో పర్యటిస్తున్న ఆయన.. రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్‌డూమ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026 నాటికి నక్సల్ సమస్య అంతమవుతుందని అమిత్ షా ఉద్ఘాటించారు.

మిగతా

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పురస్కారాన్ని అందజేసింది. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే తమ దేశం మిత్ర దేశాధినేతలకు ఇచ్చే అత్యున్నత పురస్కారం 'శ్రీలంక మిత్ర విభూషణ'ను అందజేశారు. దీనిలోని ధర్మ చక్రం ఇరు దేశాల సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. మధ్యలో ఉండే కలశం శ్రేయస్సును, తొమ్మిది విలువైన రత్నాలు ఇరు దేశాల మధ్య శాశ్వతమైన స్నేహాన్ని సూచిస్తే... సూర్యుడు, చంద్రుడు కాలాతీత బంధానికి సూచిక. ఇలా ఇవన్నీ ఇరు దేశాల మధ్య సాంస్కృతిక, ఆధ్యాత్మిక బంధాన్ని సూచిస్తాయి. కాగా, ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన కోసం శ్రీలంక వెళ్లిన విషయం తెలిసిందే.

## హౌతీలను అమెరికా బలగాలు ఎలా హతమార్చాయో వీడియో విడుదల చేసిన ట్రంప్...

అమెరికా: యెమెన్ లోని హౌతీలపై అమెరికా విరుచుకుపడ్డ సంగతి తెలిసిందే. నౌకలపై దాడులు చేస్తామంటూ హౌతీలు ప్రకటించడంతో... హౌతీలపై దాడులు చేయాలంటూ మార్చి 15న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించారు. ఆయన ఆదేశాలతో అమెరికా బలగాలు భీకర దాడులు చేశాయి. ఆ దాడుల్లో 50 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా... అనేక మంది గాయపడ్డారు. తాజాగా దాడికి సంబంధించిన డ్రోన్ దృశ్యాలను ట్రంప్ విడుదల చేశారు. రౌండ్ గా నిలుచున్న సమూహంపై దాడి చేసినట్టు వీడియోలో కనిపిస్తోంది. నౌకలపై దాడి చేసేందుకు వాళ్లు సమావేశమయ్యారని ట్రంప్ చెప్పారు. వాళ్లు ఎప్పటికీ నౌకలపై దాడి చేయలేరని అన్నారు. అమెరికా వాణిజ్య, నేవీ నౌకలు స్వేచ్ఛగా వెళ్లకుండా ఏ ఉగ్రశక్తి ఆపలేదని చెప్పారు. హౌతీలకు మద్దతు ఇవ్వడాన్ని ఇరాన్ ఆపేయాలని హెచ్చరించారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ స్పందిస్తూ... హౌతీల దాడుల్లో తమ ప్రమేయం లేదని చెప్పారు. సొంత కారణాలతో హౌతీలు దాడులకు పాల్పడుతున్నారని... ఈ విషయంలో తమపై అనవసర ఆరోపణలు చేస్తే అమెరికా తగు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. మరోవైపు, అమెరికా దాడులను హౌతీ పొలిటికల్ బ్యూరో యుద్ధ నేరంగా అభివర్ణించింది.

## వక్ఫ్ బిల్లుని సవాలు చేసిన మూడవ ప్రతిపక్ష పార్టీ .. సుప్రీంకోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ : వివాదాస్పద వక్ఫ్ బిల్లుని సవాలు చేసిన మూడవ ప్రతిపక్ష పార్టీగా ఆప్ నిలిచింది. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ ఆప్ ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల మతపరమైన, సాంస్కృతిక స్వయంప్రతిపత్తిని తగ్గిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ఎంపి మొహమ్మద్ జావేద్, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీలు ఈ బిల్లుని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వ జోక్యం మైనారిటీలు తమ మతపరమైన, ధార్మిక సంస్థలను నిర్వహించే హక్కుని దెబ్బతీస్తుందని పిటిషన్‌లో వాదించారు. ఏకపక్ష కార్యనిర్వాహక జోక్యాన్ని అనుమతిస్తుందని అన్నారు. ఈ బిల్లు పౌరుల బహుళ ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని, ముఖ్యంగా సమానత్వ స్వేచ్ఛ, మతపరమైన వ్యవహారాల నిర్వహణ మరియు మైనారిటీల హక్కులు సహా పలు అంశాలు ఉన్నాయని చెప్పారు. ఈ బిల్లుని వ్యతిరేకిస్తూ కోల్‌కతా, చెన్నై , అహ్మదాబాద్ వంటి పలు నగరాల్లో శుక్రవారం భారీ నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే.

## జపాన్ పర్యటనకు సీఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈనెల 15వ తేదీ నుంచి 22 వరకు జపాన్‌లో పర్యటించనున్నారు రేవంత్ రెడ్డి. ఈ మేరకు అధికారులు పర్యటన షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15వ తేదీన జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. ఎనిమిది రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్.. జపాన్‌లోని కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధిపై అధ్యయనం చేయనున్నారు. అలాగే, తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ కోసం జపాన్ సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు, అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిందిగా కోరే అవకాశం ఉంది.

## టీటీడీ ఛైర్మన్ కు బండి సంజయ్ లేఖ

హైదరాబాద్: టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోని అనేక దేశాలయాను టీటీడీ ఆదుకోవడం గొప్ప విషయమని లేఖలో ఆయన ప్రశంసించారు. దేశ వ్యాప్తంగా ధర్మ ప్రచారం చేయడంతో పాటు, హిందూ దేవాలయాల నిర్మాణానికి టీటీడీ ఎంతో కృషి చేస్తోందని కితాబునిచ్చారు. 2023లో కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని, అదే ఏడాది మే 31న 10 ఎకరాల భూమిలో భూమిపూజ కూడా జరిగిందని బండి సంజయ్ తెలిపారు. అయితే, ఆ తర్వాత ఆలయం నిర్మాణం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు. టీటీడీ నిర్మించే ఆలయం కోసం కరీంనగర్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల భక్తులు కూడా ఎదురు చూస్తున్నారని.... ఆలయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రతి నియోజకవర్గంలోనూ వంద పడకల ఆసుపత్రి ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 పడకల నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు స్థాపించేలా కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మొత్తం 175 నియోజకవర్గాల్లో 100 పడకలకు పైగా సామర్థ్యం ఉన్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయని, మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన చేయాలని, ఇందుకోసం ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలని సీఎం చెప్పారు. శుక్రవారం సచివాలయంలో ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వైద్యసేవలను మరింత విస్తృత పరచాలని చెప్పారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు. విద్య-వైద్య రంగాలు తమ ప్రాధాన్యాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చువల్ విధానంలో ప్రాథమిక సేవలు అందేలా చూడాలని తెలిపారు. అనారోగ్యం బారిన పడిన తర్వాత వైద్యసేవలు అందించే పరిస్థితి నుంచి.. ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకునేలా అవగాహన కల్పించాలని చంద్రబాబు సూచించారు. ఆహారపు అలవాట్లను, జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా బీపీ, షుగర్ వంటి వ్యాధుల నుంచి చాలా వరకు బయటపడవచ్చని అన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు.

## పిఠాపురం నియోజకవర్గంలో రెండో రోజు నాగబాబు పర్యటన...

పిఠాపురం : జనసేన ఎమ్మెల్సీ నాగబాబు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన పర్యటన సందర్భంగా ఇబ్బందికర పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. కుమారపురం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు, విరవ గ్రామం నుంచి గోకివాడ బ్రిడ్జి వరకు నిర్మించిన తారు రోడ్డును నాగబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేశారు. జై వర్మ, జై టీడీపీ అని టీడీపీ కార్యకర్తలు... జై పవన్ కల్యాణ్, జై జనసేన అంటూ జనసేన కార్యకర్తలు జెండాలు ఊపుతూ నినాదాలు చేశారు. ఒకరినొకను తోసుకునే పరిస్థితి అక్కడ ఏర్పడింది. ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్చార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ఏర్పాటు సందర్భంగా కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇరువర్గాలు పోటాపోటీగా నినాదాలు చేశాయి. ఈ క్రమంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు భారీ బందోబస్తుతో నాగబాబు వచ్చారు. అయినప్పటికీ ఈరోజు కూడా నిన్నటి సీన్ రిపీట్ అయింది. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది.

## రాహుల్ గాంధీ ఖామోష్.. ప్రియాంక గాంధీ డుమ్మా



హైదరాబాద్ : దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా డుమ్మా కొట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూఢీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓటర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణమన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తననుతానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే మౌనంగా ఉండటం వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీలకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజమని తేలిపోయిందన్నారు. దేశంలో మైనార్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు వెళ్లారు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్ తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.

## ఇప్పుడు దేశంలో జనాభా పెరగడం చాలా అవసరం



మొదటి పేజి తరువాయి

జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటుంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చాం" "గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం. ఏటూరు-మొగులూరు కాజ్‌వే నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేస్తాం. సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారందర్నీ గౌరవించి ముందుకు తీసుకొస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నాం. రైల్వే జోన్‌ను సాధించాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నాం. పీ-4 ద్వారా మరిన్ని కార్యక్రమాలు సాధిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తోంటే మోదీ ఫ్లెక్సీలను వారు చించేస్తున్నారు

మొదటి పేజి తరువాయి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోన్న బియ్యానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే నిధులను అందజేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏమని చెప్పినా, ఇవి మోదీ ప్రభుత్వం అందిస్తున్న బియ్యమేనని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేటలో బీజేపీ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఉన్న ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తే, పోలీసుల సహాయంతో వాటిని తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ఏర్పాటు చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అదే సమయంలో ప్రధానమంత్రి ఫోటోను కూడా పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాస్త విజ్ఞతతో వ్యవహరించాలని సూచించారు. బియ్యం విషయంలో రాష్ట్రం ప్రభుత్వం వాటా ఎంత ఉందో చెప్పాలని బండి సంజయ్ కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటి నుంచి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తూనే ఉందని గుర్తు చేశారు. ఇన్నేళ్లకు ఇప్పుడు సన్న బియ్యం పంపిణీ చేయడం మొదలు పెట్టారని అన్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు మహోన్నతమైనవి: కేసీఆర్

మొదటి పేజి తరువాయి



చిన్ననాటి నుంచే వివక్షను ఎదుర్కొన్న ఆయన కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని కేసీఆర్ చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలంగా పాల్గొన్నారని.... అనంతరం దేశ స్వయంపాలనలో కేబినెట్ మంత్రిగా కార్మిక శాఖలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని కితాబునిచ్చారు. దేశ రక్షణ, వ్యవసాయం, టెలి కమ్యూనికేషన్స్ శాఖలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని చెప్పారు. ఉప ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేశారని అన్నారు. ఆయన జయంతిని సమతా దివస్ గా జరుపుకోవడం... జాతి కోసం వారు చేసిన సేవలకు దర్పణంగా నిలుస్తుందని అన్నారు. అంటరానితనం, కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష సంపూర్ణంగా సమసిపోయే దిశగా మనందరం పని చేసినప్పుడే బాబు జగ్జీవన్ రామ్ కు ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని చెప్పారు.

## భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల ఎదుట లొంగిపోయిన 86 మంది మావోయిస్టులు

మొదటి పేజి తరువాయి




గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 66 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా, తాజాగా 86 మంది లొంగిపోయారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకంగా 25 వేల రూపాయల చెక్కును ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... మావోయిస్టులు అజ్ఞాత జీవితాన్ని విడిచిపెట్టి, సాధారణ జీవితంలోకి రావాలని కోరారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఇతర పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మావోయిస్టుల పేరుతో అమాయక ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై ఇటీవల కాలంలో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. అంతేకాకుండా, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి మావోయిస్టుల కార్యకలాపాలు అడ్డుగా ఉన్నాయని గుర్తించి, వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ ప్రయత్నాల ఫలితంగా గత నాలుగు నెలల్లో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు.

## బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరు

మొదటి పేజి తరువాయి



కొనసాగుతున్న అనంత్ అంబానీ పాదయాత్ర

"బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిశాయి. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నా. మీరు కూడా మాలో భాగమే. ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం లేదు. ఆయుధాలు అడ్డం పెట్టుకొని స్థానిక గిరిజనుల అభివృద్ధిని ఆపలేరు" అని అమిత్ షా పేర్కొన్నారు. లొంగిపోయి అభివృద్ధిలో భాగమైన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందన్నారు. గతేడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా.. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 521 మంది లొంగిపోయినట్లు చెప్పారు.

50 ఏళ్లుగా అభివృద్ధికి దూరం..

50 ఏళ్లుగా బస్తర్ అభివృద్ధికి దూరమైందన్న అమిత్ షా.. వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే నిశ్చయంతో ప్రధాని మోదీ ఉన్నారని చెప్పారు. అయితే, స్థానికులు వైద్య, విద్య సదుపాయాలతోపాటు ఆధార్, రేషన్ కార్డులు, ఆరోగ్య బీమా పొందినప్పుడే ఇది సాధ్యమవుతుందన్న ఆయన.. నక్సల్స్ సమస్య తొలగిపోతేనే బస్తర్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక మావోయిస్టురహిత గ్రామాల్లో రూ.కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ హామీ ఇచ్చారు.

## వక్ఫ్ బిల్లు త్వరలోనే చట్టంగా మారుతుంది

మొదటి పేజి తరువాయి



అప్రజాస్వామికంగా వక్ఫ్ బిల్లు తెచ్చారని సోనియాగాంధీ అన్నారని... ఆ సమయంలో ఆమె రాజ్యసభలో ఉన్నారో లేదో తెలియదని చెప్పారు. లోక్ సభలో కూడా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ లేరని ఎద్దేవా చేశారు. 3వ తేదీన లోక్ సభలో, 4వ తేదీన రాజ్యసభలో బిల్లు పాస్ అయిందని చెప్పారు. అల్లాహ్ మీద విశ్వాసంతో ధార్మిక కార్యక్రమాలకు భూమిని ఇస్తే అది వక్ఫ్ అవుతుందని అన్నారు. కేవలం వక్ఫ్ బోర్డుకు సంబంధించి మాత్రమే సవరణలు చేశారని... మతపరమైన అంశంలో చేయలేదని పురందేశ్వరి చెప్పారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో కేంద్ర ప్రభుత్వం తలదూర్చలేదని అన్నారు. రైల్వే, డిఫెన్స్ తర్వాత ఎక్కువ భూమి ఉన్నది వక్ఫ్ బోర్డు దగ్గరేనని చెప్పారు. వక్ఫ్ భూములను సరిగ్గా వినియోగిస్తే మైనార్టీల ఇబ్బందులు దూరమవుతాయని అన్నారు. వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించారని చెప్పారు. పీఎంఏవై కింద మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు ఇళ్లు కేటాయించిన ఘనత మోదీదని పురందేశ్వరి కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ కులాల యువతీ యువకుల కోసం స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియాలను మోదీ ప్రారంభించారని చెప్పారు. డిక్కీ అనే సంస్థను దళితుల కోసం మోదీ స్టార్ట్ చేశారని తెలిపారు.

## వైఎస్ జగన్ అనంతపురం పర్యటన ఖరారు

మొదటి పేజి తరువాయి



ఈ నెల 8వ తేదీన ఆయన పాపిరెడ్డిపల్లి గ్రామానికి వస్తారని మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్‌రెడ్డి శనివారం ప్రకటించారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పరిటాల వర్గీయుల చేతిలో ఉగాది నాడు వైఎస్సార్‌సీపీ కార్యకర్త లింగమయ్య దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన వైఎస్ జగన్ .. బాధిత కుటుంబంతో ఫోన్‌లో మాట్లాడారు. తమకు ప్రాణహాని ఉందని లింగమయ్య కుటుంబ సభ్యులు జగన్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వాళ్లకు ధైర్యం చెప్పారు. పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని, అవసరమైతే న్యాయపరమైన సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో త్వరలో వచ్చి కలుస్తానంటూ మాట ఇచ్చారు. వైఎస్ జగన్ పర్యటన వేళ.. ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వైఎస్సార్‌సీపీ కీలక నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, శంకర్ నారాయణ, మాజీ ఎంపీ తలారి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పిలుపుతో పీ4కి అనూహ్య స్పందన..

మొదటి పేజి తరువాయి

కొమ్మమూరు ఎత్తిపోతల పథకం నిర్మాణానికి రూ.10 కోట్లు విరాళంగా ఇస్తామని ప్రకటించారు. దీని ద్వారా తమ స్వగ్రామమైన కాకమానుతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాలుగా విత్తన వ్యాపారంలో ఉన్న కారుమంచి ప్రసాద్, 1995 నుంచి ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహాయం చేస్తున్నారు. కారుమంచి ప్రసాద్ చేసిన విరాళం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చంద్రబాబు అన్నారు. కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కోసం వెంటనే డీపీఆర్ సిద్ధం చేయాలని, అనుమతులు మంజూరు చేయాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రసాద్ అందించే ఆర్థిక సహాయంతో అధికారులు సమన్వయం చేసుకుని లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. తన ఆలోచనలకు అనుగుణంగా ప్రజలు ముందుకు రావడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 43 కిలోమీటర్ల పొడవున్న కొమ్మమూరు కాలువలో చివరి 10 కిలోమీటర్ల మేర భూములకు సాగునీరు సరిగా అందడం లేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ నిర్మించాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే కాకమాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు సాగునీరు అందుతుంది. అలాగే, కాకమాను మండలంలో తాగునీటి సమస్య కూడా తీరుతుంది. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 10 కిలోమీటర్ల పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. ప్రసాద్ వ్యక్తిగతంగా సహాయం చేయడానికి ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.

## జగన్-షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉంది వేంపల్లి సతీశ్ రెడ్డి

**జగన్ పై షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారన్న వేంపల్లి**

**షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని వ్యాఖ్య**

**డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శ**






అమరావతి: ఆస్తుల పంపకానికి సంబంధించి వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీశ్ రెడ్డి విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఆమెను సీఎం చంద్రబాబు తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని చెప్పారు. ఆ ఆస్తుల ఆస్తులు ఇవ్వలేదని షర్మిల అంటున్నారని సతీశ్ రెడ్డి విమర్శించారు. జగన్, షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉందని చెప్పారు. టీడీపీ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందని... ప్రజలను దాన్నుంచి డైవర్ట్ చేయడానికి షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శించారు. చంద్రబాబుకు మేలు చేసేందుకే షర్మిల... జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## ఘనంగా డి ఎచ్ పి ఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు



మడకశిర ( జనం రిపోర్టర్ ) : మడకశిర పట్టణంలోని డి.ఎచ్.పి.ఎస్ కార్యాలయంలో డి ఎచ్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు ఆధ్వర్యంలో ఎం ఎస్ రఘునాథ్ అధ్యక్షతన సామ్రాట్ అశోక చక్రవర్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూల మాల వేసి జ్యోతులను వెలిగించి 118వ జయంతి వేడుకలను పురస్కరించుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌర్య సామ్రాజ్య గొప్ప చక్రవర్తి. బాల్యంలోనే ఆశోకుడు విద్యాభ్యాసం,యుద్ధ తంత్రం రాజ్యపాలనలో శిక్షణ పొందాడు. బిందుసారుడు అశోకుడిని అవంతి (ఉజ్జయినీ) గవర్నర్ నియమించాడనీ బిసిఈ 268లో బిందుసారుడు మరణం తర్వాత అన్నదమ్ముల మధ్య యుద్ధం జరిగింది. అశోకుడు విజయం సాధించి మౌర్య సామ్రాజ్యానికి చక్రవర్తిగా అవతరించాడన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ లోని చాంద్వా గ్రామంలో జన్మించి చిన్నతనంలోని అనేక అంటరానితనం కొలు వివక్షతను అనుభవించి చదువుకునే రోజుల్లోనే వాటిపై తిరుగుబాటు జెండా ఎగరవేసి భవిష్యత్ బాగుపడాలంటే విద్య ప్రధానమైందని ఉన్నత చదువులు చదివి మహాత్మా గాంధీ స్వతంత్ర పోరాటానికిమద్దతునిస్తూ స్వతంత్ర పోరాటంలో చురుగ్గా పాల్గొని దేశం గర్వించదగ్గ నాయకుడిగా ఎదిగాడు అతి చిన్న వయసులోనే పార్లమెంట్ లో అడుగుపెట్టి సంచలం సృష్టించాడు తన జీవిత కాలంలో 40 ఏళ్లకు పైగా కేంద్రంలో ఎన్నో ఉన్నతమైన పదవులు అనుభవించి రైల్వే శాఖ,రక్షణ శాఖ,వ్యవసాయ శాఖ,న్యాయశాఖ,ముఖ్యంగా భారత ఉప ప్రధానిగా సేవలు అందించి తాడిత పీడిత వర్గాలకు హక్కులను అందించుటలో నిర్విరామంగా కృషి చేశారన్నారు. అంతటి ఘన కీర్తిగల మహనీయునీ కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు యోగానంద.టిఆర్ అంజి. ఆనందపురం ఆర్ అనంతపురం ఉగ్రప్ప,ఆంజనేయులు,రవి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు



మడకశిర ( జనం రిపోర్టర్ ) : మడకశిర పట్టణంలో వైఎస్ఆర్ సర్కిల్లో స్వతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు మడకశిరనియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఓటమి ఎరగని గొప్ప నాయకుడని స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ వెంట పోరాటంలో పాల్గొన్న నేత నిమ్మన జాతి వర్గాలకు ఆనాడు చదువుకునే అవకాశాలు లేక కుల వివక్షను ఎదుర్కొంటున్న సమయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లు రాస్తే వాటి అమలు కోసం పార్లమెంట్ లో రిజర్వేషన్లుకు చట్టం చేపించి దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనేత బాబు జగ్జీవన్ రామ్ పార్లమెంట్ లో అనేక పదవులు అనుభవించి ఆ పదవులకే వన్నె తెచ్చి భారతదేశ పునర్నిర్మాణంలో కీలకంగా పనిచేసిన గొప్ప పరిపాలన దక్షకుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర వక్కాలిగా సంఘంఅధ్యక్షుడు రంగేగౌడు,జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జమ్మనిపల్లి నరసింహమూర్తి, మండల కన్వీనర్ రామిరెడ్డి,జిల్లా బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ సర్పంచ్ తిపన్న,ఎంపీటీసీ రామచంద్రప్ప,ముస్లిం ఐక్యవేధిక నియోజకవర్గ అధ్యక్షుడు వసీమ్ బేగ,నాయకులు కురుబ శేషాద్రి,నాగభూషన్ రెడ్డి, సికందర్,జబీ,హరిప్రసాద్,టిడిపల్లి రంగనాథ్,ఛత్రంమంజు, అశ్వర్థ మెలవాయి శివానంద,మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సొమ్ము కేంద్రానిది,సోకు రాష్ట్రానిది రేషన్ బియ్యం పై గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

( జనం రిపోర్టర్ ) : భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్





రెడ్డి ఆదేశానుసారం అశ్వారావుపేట మండల కేంద్రంలోని రేషన్ షాపులో కేంద్ర ప్రభుత్వం యొక్క వాటా శాతం సన్న బియ్యంని పార్టీ అశ్వారావుపేట మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ మాట్లాడుతూ రేషన్ బియ్యంలో కేంద్రం వాటానే ఎక్కువ అని, అయినప్పటికీ ఆ విషయాన్ని బయటకు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తొక్కిపెడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకంలో కూడా బీజేపీ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని, ఇప్పటి వరకు అందించిన ఉచిత బియ్యంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత అంటే తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 76 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా 2.80 కోట్ల పేద ప్రజలకు లబ్ధిచేకూరుతుందన్నారు. కేంద్రప్రభుత్వం సుమారు 56 శాతం బరిస్తోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 44 శాతం మాత్రమే బరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రేషన్ షాపుల్లో ఎక్కడ కూడా మోదీ పేరు కానీ, ఆయన ఫొటో కానీ పెట్టకపోవటం సరి కాదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో ఘోరంగా విఫలమైందన్నారు. రేషన్ షాపు నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోని ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు జల్లిపల్లి అరవింద్, చిట్టి శ్రవణ్ కుమార్, బిజెపి నాయకులు కలకోటి కృష్ణారావు, సొలాస పుష్కర్ కుమార్, ధూబకుంట్ల నరేష్, కణితి సింహాచలం, యండమూరి అక్షయ్, పి. కనకరాజు పాల్గొన్నారు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ కౌలుట్లయ్య



బుక్కరాయసముద్రం ( జనం రిపోర్టర్ ) : మండలం కేంద్రం లోని ఓపెన్ జైలు పిఏ కాలనీలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు తరిమెల తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా, చలివేంద్రాన్ని శనివారం సీఐ కౌలుట్లయ్య లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు త్రాగునీరు అందించారు. ఈ సందర్భంగా సిఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ, తరిమెల రామాంజనేయులు చేసిన సేవ పదిమందికి ఉపయోగపడాలని, వేసవిలో త్రాగునీరు అందించడం సంతోషంగా ఉందన్నారు. మనసున్న ప్రతి ఒక్కరూ ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలని, ప్రజలకు సేవా దృక్పథంతో పని చేసినప్పుడే సుఖ సంతోషాలు దక్కుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న కొండన్న, రవి,వెంకటస్వామి, సూరి, రెడ్డిపల్లి రామకృష్ణ, దంతులూరు రామాంజనేయులు, నరసయ్య, చిన్న,కుమార్, కుల్లాయప్ప,బాల,నరసింహులు, మల్లన్న, అనసూయమ్మ, రమేష్,రవిచంద్ర, ఘని తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు లో అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఉండదు....

### స్థానిక సంస్థల అదనప కలెక్టర్, రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ..




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 05. గోదావరిఖని రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఉండదని స్థానిక సంస్థల అదనప కలెక్టర్, రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గోదావరిఖని బస్టాండ్ చౌరస్తాలో రోడ్డు వెడల్పులో అంబేద్కర్ విగ్రహం తొలగిస్తారని కొందరు అపోహలు సృష్టిస్తున్నారని, ప్రజలు ఎవరు ఇటువంటి అపోహలను నమ్మ వద్దని, రోడ్డు వెడల్పులో విగ్రహాల తొలగింపు ఎట్టి పరిస్థితుల్లో ఉండదని, ప్రజలు అనవసర ఆందోళనకు గురి కావద్దని అదనపు కలెక్టర్ తెలిపారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5 న జరుపుకుంటారు . 118 వ జయంతి,శుభ సందర్భంగా




నార్పల ( జనం రిపోర్టర్ ) : దండోరా నాయకులు రంగాపురం పుల్లప్ప మరియు మీనుగ రామాంజనేయులు వారి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జయంతి గురించిఈ సెలవుదినం 1908 ఏప్రిల్ 5న జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఆయన షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ కార్యకర్త మరియు రాజకీయ నాయకుడు. ఆయన బీహార్లో అంటరానివారు"గా పరిగణించబడే కులంలో జన్మించారు. సైన్స్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత, ఆయన సామాజిక కార్యకలాపాలు ఆయనను నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టికి తీసుకువచ్చాయి. ఆ తర్వాత ఆయన 1936 నుండి పార్లమెంటేరియన్ అయ్యాడు మరియు 1986 వరకు సేవలందించాడు. ఇది 50 సంవత్సరాల నిరంతర పార్లమెంటరీ సేవ యొక్క రికార్డు. 1935లో, అంటరానివారిగా పరిగణించబడే సమాజానికి సమానత్వం సాధించడానికి కట్టుబడి ఉన్న ఆల్-ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం యొక్క మొదటి మంత్రివర్గంలో సభ్యుడు. ఆయన భారత రాజ్యాంగ సభలో సభ్యుడిగా పనిచేశారు మరియు అతి పిన్న వయస్కుడైన మంత్రి కూడా. ఆయన 1970 నుండి 1974 వరకు రక్షణ మంత్రిగా ఉన్నారు మరియు తరువాత 1977 నుండి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. 1986లో మరణించే వరకు పార్లమెంటులో పనిచేశాడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన దళిత ఐకాన్ హోదాకు ఎదిగాడు. సీనియర్ నాయకులు నడుం దొడ్డి నారాయణ ఏపీ ఎమ్మార్పీఎస్ మండల యువసేన అధ్యక్షులు తుంపెర, రామకృష్ణ ఏపీ ఎమ్మార్పీఎస్ నార్పల మండల అధ్యక్షులు సాకే రాజు కుల్లాయప్ప కుళ్లాయప్ప మరియు ఇతరులు పాల్గొన్నారు

## ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు ఒక వరం.....-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 05. అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రాజ్ ఠాకూర్. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ లో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభించడం జరిగింది. రాష్ట్రం లో పేదల ఆకలి నీ గుర్తించి ప్రతి ఒక్కరి కి కడుపు నింపాలనే ఆలోచన తో మన ప్రజా ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించడం జరిగింది. భారతదేశం లోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని ఇది ఒక చారిత్రాత్మక పథకం మన రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి నెల ఒక్క ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించటం జరుగుతుంది. త్వరలో సన్న బియ్యం తో పాటు 9 రకాలు సరుకులు పంపిణీ చేయటం జరుగుతుంది. మన రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి రేషన్ కార్డు హోల్డర్స్ వాళ్ళు ఉన్నారు. దానిలో భాగంగా సుమారు 3 కోట్ల 10 లక్షల మందికి ఈ పథకం ద్వార లబ్ధి పొందుతారు. ఒక్కోకరికి 6 కిలోల సన్న బియ్యం అందించటానికి సుమారు 13 వేల 500 కోట్లు ఖర్చు అవుతుంది అని అన్నారు. గత ప్రభుత్వం అందజేసిన దొడ్డు బియ్యం తో ప్రజలు సరిగ్గా తినలేక, అనారోగ్య సమస్యల తో బాధపడ్డారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ తో అందించాము అని అన్నారు. అలాగే మహిళల కీ ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్ అలాగే గ్యాస్ సిలిండర్ 500 వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాము అని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ లో ఒక విప్లమా విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిన మన ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పనగంటి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, డిసిసి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పూదారి సత్తయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల గోపాల్ యాదవ్ ,అంతర్గాం మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ మెహరాజ్ ఉద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి కోల రామ్మూర్తి గౌడ్, రెండు



మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ ,మండల రేషన్ డీలర్లు రమేష్, మేడారం శంకరయ్య, కత్తెరమళ్ళ రాజలింగం, ముడిమడుగుల బుచ్చయ్య ,దామోదర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అకాలవర్షాలవలన నష్టపోయిన రభీ రైతులనుఆధుకోండి



పుట్లూరు ( జనం రిపోర్టర్ ) : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో పుట్లూరు మండలంలోని అరకటివేముల,ఎ.కోండాపురం, కడవకల్లు, ఓబుళాపురం, గ్రామాల్లో 05/04/2025తేదీ శనివారం రోజు న పర్యటించడం జరిగినది అరకటివేముల గ్రామానికి చెందిన కౌలు రైతు మీసాల నాగేంద్ర కౌలుకు చేస్తున్న భూమి లో మెక్కజోన్న పంటను సాగు చేశాడు, అకాల వర్షానికి ఈదురుగాలులకు మెక్కజోన్న పంట దెబ్బతింది గతంలో కూడా ఇలాగే పంట నష్టానికి గురైనా కూడా ప్రభుత్వం ఆదుకోలేదని రైతు వేదన చెందుతూ తెలిపారు ,రైతు నాగేంద్ర ను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని రైతుకు చెప్పారు ఈసందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులుధఫేదార్ చిన్నప్ప యాదవ్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా వరి,కాయగూరలు మొక్కజొన్న ,అరటి, మామిడి, తో పాటు పండ్ల తోటలో నిన్న కురిసిన భారీ వర్షం వల్ల పంటలు దెబ్బతిన్నాయి, జిల్లావ్యాప్తంగా చాలాప్రాంతాలలోకీలకదశలో మెక్కజోన్న,అరటీ,మామిడి తదితర పంటలు కాయలునేలకొరిగి తీవ్ర నష్టం కలిగించింది అందుకోసం రైతులను ఆదుకోవాలని,అగ్రికల్చరల్ అధికారుల దృష్టికీతీసుకురావడము జరిగింది వారుతక్షణమే స్పందించి నష్టపోయిన పంటపోలాలను పరిశీలించినష్టపోయిన రైతులనుగుర్తించి నివేదికలు తయారుచేసి పై ఆదికారులకు పంపిస్తామని హామీ ఇవ్వడముజరిగింది ప్రభుత్వము ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన పొలాలను పరిశీలించి నివేదికలు తయారుచేసి ఆధు కోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు50 వేల రూపాయలు నష్టపరిహరమును పండ్లతోటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని ఈ అకాలవర్షము,వడగండ్ల వర్షము ఈ నష్టాన్ని ప్రత్యేక విపత్తుగా భావించి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్.గోపాలకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు బి.చిన్నకృష్ణుడుయాదవ్, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి ఎం.చంద్రశేఖరయాదవ్, మండల కమిటీ సభ్యులు బి.ఓబుళరెడ్డి, రైతులు మీసాల.నాగేంద్ర,గుర్రయ్య, తిరుపతయ్య, నారాయణస్వామి, బాల నారాయణ,తదితరులు పాల్గొన్నారు.ఇట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండలం

## హై రిచ్ బ్లూ స్కూల్ అన్యువల్ డే ఫంక్షన్ కి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్.....






రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్:05. గోదావరిఖని మార్కండేయ కాలనీలో హై రిచ్ బ్లూ స్కూల్ అన్యువల్ డే ఫంక్షన్ లో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యతోపాటు నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యార్థులన మన తత్వాలని జాగృతి పరిచే సెలబ్రేషన్స్ నిర్వహించాలని, విద్యార్థులు విద్యతోపాటు, క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...

### పూజ్య జగ్జీవన్ రామ్ గారి ఆశయాలు కొనసాగాలి,

### భావి భారతావనికి ఆయన చేసిన సేవలే స్ఫూర్తిదాయకం...- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 05. గోదావరిఖని సీతానగర్ శనివారం 118వ. పూజ్య బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని గోదావరిఖనిలోని సీతా నగర్ సర్కిల్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవరణలో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, గౌరవ వందనం చేసిన అనంతరం సమావేశంలో మాట్లాడుతూ, భారత ఉప ప్రధానిగా పూజ్య బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శవంతమైన సంస్కరణలు తీసుకువచ్చారని, అంటరాని తనానికి సమానత్వం కల్పించడం కోసం అహర్నిశలు పనిచేశారని, భారతదేశ పార్లమెంటుకు అత్యధిక సార్లు నిర్విరామంగా విజయం సాధించిన తొలి అభ్యర్థిగా మహనీయులు జగ్జీవన్ రామ్ చరిత్ర లో నిలిచిపోతారని, ఆయన చేసిన నాటి సంస్కరణలే నేటి భావి భారత తరానికి ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని అన్నారు. దళిత నాయకుడిగా ఉన్నత పదవులను అలంకరించి నాటి భారతావనికి అమూల్యమైన సేవలు అందించారని కొనియాడుతూ.... వారి కుమార్తె మీరా కుమారి తెలంగాణ రాష్ట్ర సాధనలో గొప్ప తీర్పును అందజేసినారని, ఆ మహనీయుని స్ఫూర్తితో నేడు రామగుండం నియోజకవర్గంలో ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటున్నామని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎస్సీ వర్గీకరణను ఎన్ని అవంతారాలు ఎదురైనా అయినా సాధించామని అన్నారు. బిసి గళాన్ని ఢిల్లీ నడిబొడ్డున జంతర్ మంతర్ వద్ద వినిపించామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నదని ఉగాది సందర్భంగా నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం అందజేస్తున్నామని, ఉద్యోగాలు లేక తారసపడుతున్న నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పేరుతో ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, రైతులకు 100% రుణమాఫీ చేశామని, గృహజ్యోతి పథకంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, 500/- గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని,ఎన్ని అవంతరాలు ఎదురైనా ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని రామగుండం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా మా ప్రణాళికలు కొనసాగుతున్నాయని అన్నారు. విమర్శకులకు మేము చేస్తున్న అభివృద్ధి పనులే సమాధానం చెబుతాయని ఎవరెన్ని అవాకులు చివాకులు పేలిన రామగుండం అభివృద్ధి ఆగిపోయేది కాదని, ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో సమావేశ నిర్వాహకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధ్యక్షులు, ఆయా విభాగాల నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, అధికారులు,ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవాబుపేట్ మండల కేంద్రంలో

## బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి ఘనంగా నిర్వహించిన మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డి ఆనందం ఆధ్వర్యంలో..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : నవాబుపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అన్నగారి వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రావు 117 వ జయంతి సందర్భంగా మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డీ ఆనందం, శివరాజ్, జానీ, రత్నంమండల పరిధిలోని వివిధ గ్రామాల యువజన సంఘాల నాయకులు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావుకు పూల మాలలు సమర్పించారు అనగారి వర్గాల ఆశా జ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళి అర్పించినారు. ఈ కార్యక్రమం లో మండల యువజన సంఘం అధ్యక్షులు ఆనందం, దళిత రత్న అవార్డు గ్రహీత బి శివకుమార్, మండల యువజన సంఘం కోశాధికారి నింగి జానీ, గేట్ వనంపల్లి మాజీ సర్పంచి రత్నం, జామ చంద్రం, సీనియర్ జర్నలిస్ట్ ఎన్ చంద్రశేఖర్, మాదిరెడ్డిపల్లి బి.శ్యామ్ కడిచెర్ల రామచంద్రయ్య, ఎక్మామిడి మాజీ సర్పంచ్ దేవయ్య, ఈశ్వర్, తిమ్మారెడ్డిపల్లి నర్సింలు, చిట్టి గిద్ద గణపురం పద్మారావు, శాంతి కుమార్, పరమానందం, మీనపల్లి కలాన్ ఏసుదాస్, చంద్రయ్య, పిత్రాజ్పల్లి శివకుమార్, మమ్మద్ బషీర్, నవాబుపేట్ మధు, మీ నపల్లి కావలి అంజయ్య,రామచంద్రయ్య, జర్నలిస్ట్ నర్సింలు, శివకుమార్, లక్ష్మణ్,పాండు, మన్సూర్, రవి కిష్టయ్య, వివిధ గ్రామాల యువజన సంఘాల నాయకులు పూలమాలను సమర్పించారు.

## మహిళల స్వయం ఉపాధికి టైలరింగ్ లో శిక్షణ



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : మహిళలు స్వయం సమృద్ధి సాధించి, ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రభుత్వం పలు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు మంత్రి సోదరులు శివప్రసాద్ తెలిపారు. ప్రకాశం మున్సిపల్ స్కూల్ లో శనివారం మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా తరగతుల వర్క్ షాప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో పేద, మధ్యతరగతి మరియు ఉన్నత వర్గాలలోని పేద మహిళలు ఉపాధి పొందే విధంగా కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళాల సంక్షేమంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మహిళలకు జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా టైలరింగ్ లో ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టైలరింగ్ శిక్షణ అనంతరం కుట్టు మిషన్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 500 మందికి కుట్టు మిషన్ నందు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించగా, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో నియోజకవర్గంలో సుమారు 1000 మందికి శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడత శిక్షణా తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి అని చెప్పారు. ఇప్పటివరకు 187 మంది మహిళలు శిక్షణ తరగతులు ప్రవేశాలు పొందారని చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 70 శాతం ముఖ హాజరు కలిగిన మహిళలకు మాత్రమే కుట్టు మిషన్ అందజేస్తారని వివరించారు. ఈ శిక్షణా తరగతులు రేపల్లె పురపాలక సంఘ పరిధిలో నిత్యము జరుగుతూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు టిడిపి పట్టణ అధ్యక్షులు రామారావు మహిళలు పాల్గొన్నారు.

## పొన్నూరులో ఘనంగా బాబు జగ్జీవన్ రాయ్ 118 వ జయంతి.



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో శనివారం భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ 118 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేళ తాళాలు ,డప్పు వాయిద్యాలతో పట్టణంలోని జడ్పీ పాఠశాల ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రాయ్ విగ్రహ%శీ% వద్దకు చేరుకొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన బాబు జగ్జీవన్ రాయ్ ఆదర్శనీయడని కొనియాడారు. దేశంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసే అట్టడుగు వర్గాల కు ఎన్నో సేవలు అందించిన దళిత జాతి ముద్దుబిడ్డ జగ్జీవన్ రాయ్ అని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహోన్నత వ్యక్తి కి గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినముగా ప్రకటించటం హర్షణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు బాబు జగ్జీవన్ రాయ్ చేసిన సేవలను కొనియాడారు. మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, డాక్టర్ బాబు జగజ్జీవన్ రాయ్ పొన్నూరు బినిడుబ్రోలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ ఈ రోజు ప్రముఖ సామాజిక నాయకుడు, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు నూట 17వ జయంతి సందర్భంగా ఎస్పీ ఘనంగా బాబు జగ్జీవన్ ను పూలమాలలతో నివాళు లు అర్పించారు. జిల్లాఎస్పీ మాట్లాడుతూ "డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లోనే కాదు, సామాజిక ఉద్యమాల్లోనూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన నేత. న్యాయం, సమానత్వం, హక్కుల కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకం. ఆయన జీవితం మనందరికీ మార్గదర్శకం. తాను అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్నా, ఆశయాన్ని వీడకుండా ప్రజల కోసం సేవచేశారు.ప్రస్తుతం యువత తమ వ్యక్తిగత అభివృద్ధితో పాటు సామాజిక సమాజ నిర్మాణంలో కూడా భాగస్వాములవ్వాలి. ఇట్టి కార్యక్రమం లో ఏ ఆర్ డి.ఎస్.పి వీరేష్, ఆర్ ఐ లు డేవిడ్ విజయ్, అంజాత్ పాషా , తదితరులు పాల్గొనడం జరిగింది.





## రన్ ఫర్ జీసస్

## దైవజనులందరూ,దేవుని ప్రేమను ప్రకటించడంలో నిమగ్నం అవ్వాలి



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : ఏలేశ్వరం మండలం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు శనివారం స్థానిక పెద్దవీధి ఇమ్మానుయేల్ చర్చిలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని దైవజనులందరూ ఐక్యంగా ఉండాలని,దేవుని ప్రేమను ప్రకటించడంలో నిమగ్నం అవ్వాలన్నారు. అదేవిధంగా



ఈనెల 19వ తేదీ శనివారం ఉదయం7 గంటల నుండి 10 గంటల వరకు క్రైస్తవులను బలపరచుటకు క్రీస్తు ప్రేమను ప్రకటించుటకు రన్ ఫర్ జీసస్ అనే ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం అదే రోజు 19 తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు కాంతాట అనే క్రైస్తవ నాటిక ప్రదర్శించబడుతుందని, ఇది ప్రపంచంలోనే అద్భుతమైన క్రైస్తవ నాటిక అని, దీనిలో క్రైస్తవ మరణము,పునరుద్ధరణ,తిరిగి లేచుట ప్రదర్శన చూపిస్తూ క్రైస్తవ లోకానికి క్రీస్తు ప్రేమను మరొకసారి ప్రజలందరికీ తెలియపరిచేలా ఉంటుందని తెలిపారు.ఈ కంతాట క్రైస్తవ నాటికను గ్లోబల్ క్రిస్టియన్ ఎంపోర్మెంట్ డైరెక్టర్ జాయ్ బృందం వారు ఏలేశ్వరం మండలం యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ వారి సహకారంతో దైవజనులు,క్రైస్తవ నాయకులు,సహకారంతో ఈ కార్యక్రమం వేయడం జరుగుతుందన్నారు.మండలంలోని క్రైస్తవ సమాజము, క్రైస్తవ మహాజనులు,క్రైస్తవేతరులు అందరూ పాల్గొనాలని తెలిపారు.ఈ సమావేశంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం. సత్యానందం, జనరల్ సెక్రెటరీ కె. ఆమోస్,ఉపాధ్యక్షులు పి.మాద్యూస్,జిల్లా నాయకులు పి.వి ఇమ్మానియేల్ రాజ్,వి.జె.ఆంద్రూస్, ట్రెజరర్ జాయ్ ఎలీషా,మెంబర్ అబ్రహం కళ్యాణ్,కె. సుజ్ఞాన రావ్,వై. దైవామణి పాల్గొన్నారు.

## రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ చేతుల మీదుగా బాలసాని సత్యం కుటుంబానికి విద్యార్థుల హార్దిక సహాయం....

బాలసాని సత్యం సేవలు చిరస్మరణీయమైనవి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 05. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో విద్యారంగానికి వెలకట్టలేని సేవలు అందించిన ప్రముఖ ఉపాధ్యాయులు బాలసాని సత్యం ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన సంగతి తెలిసిందే. వారి ఆకస్మిక మృతితో విద్యార్థులు, సహచరులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.బాలసాని సత్యం విద్యా రంగంలో చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన కుటుంబానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని భావించిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఒక గొప్ప చర్యకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సామాజిక సేవలో విశేషంగా పాల్గొంటున్న మనాలి ఠాకూర్ చేతుల మీదుగా బాలసాని సత్యం కుటుంబానికి రూ.3,00,000/- (మూడు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ..బాలసాని సత్యం లాంటి గురువులు ప్రతి తరం విద్యార్థులకు దారి చూపే దీపస్తంభాలు. వారి సేవలను మరువలేం. వారి కుటుంబానికి ఏ అవసరం వచ్చినా రాజ్ ఠాకూర్ సహాయంగా నిలుస్తారు అని హామీ ఇచ్చారు. అలాగే ఏ ఇబ్బంది ఉన్న నిర్మొహమాటంగా, ఏ సమయంలో అయినా మాకు ఫోన్ చేయొచ్చు అని ఇదే మా కుటుంబం తరఫున హామీ... అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు. అందరూ సత్యం విలువలతో కూడిన బోధనల వల్ల తమ జీవితాల్లో మార్పు వచ్చిందని భావోద్వేగంగా పేర్కొన్నారు.



## దళితుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు

దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రవీందర్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : దళితుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు అన్నారు. అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ విజయరాములు బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ 1905 ఏప్రిల్ 5 న బీహార్ లోన జన్మించారని అన్నారు. జగ్జీవన్ చిన్నతనంలో అంటరానితనాన్ని అలాగే అవమానాలను ఎదుర్కొన్నారని అన్నారు. సమాజంలో అస్పృశ్యతను నివారించేందుకు ఆయన ఎన్నో ఉద్యమాలను నిర్వహించాలని అన్నారు. 1974లో ఈ దేశంలో అతిపెద్ద కరువు వచ్చినప్పుడు ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నారని కరువు నివారణ కొరకు కేంద్రం కమిటీ వేసి ఆయన బాధ్యత నిర్వర్తించి కరువు నివారణ చర్యకు మంత్రిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని. ఈ దేశంలో ఎంతోమంది దళిత మహానుభావుల్లో బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు ఆయన ఆశయాలను కొనసాగిస్తామని సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఐ మండల కార్యదర్శి ఏ అబ్రహం . పట్టణ కార్యదర్శిఏ భాస్కర్ శ్యాంసుందర్ సౌలు వినోద్ కేసులు కారడి లక్ష్మీనారాయణ లచ్చన్న తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ కార్యాలయంలో జగ్జీవన్ రాయి జయంతి.



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శనివారం పొన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అంబటి మురళీకృష్ణ ఆదేశాల మేరకు బాబు జగ్జీవన్ రాయ్ 118 జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు బాబు జగ్జీవన్ రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ పద్మలీల మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ అని కొనియాడారు. ఆయన ఆదర్శాలు నేటి తరం నాయకులు పుణికిపుచ్చుకోవాలని సూచించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు డాక్టర్ రూత్ రాణి , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల వెంకటేశ్వరరావు , జిల్లా అధికార ప్రతినిధి ఏందేటి వెంకటసుబ్బయ్య , మాజీ ఏఎంసి డైరెక్టర్ మురళీకృష్ణ , ఎక్స్ ఎంపీటీసీ కారుమూరు అంకమ్మరావు , అడ్వకేట్ బొనిగల రాజారావు , 29వ వార్డు ఇంచార్జ్ గేరా సంజీవ్ , శ్రీధర్ , కృపానందం , కామేశ్వరరావు , మూర్తి రాజు , దేవరకొండ గోపి ,పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు ,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : భారత మాజీ ఉపప్రదాని జగజీవన్ రామ్ 118జయంతి సీపీఎం కార్యాలయంలో ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో నిర్వహిచటం జరిగింది...లి ముందుగా బాబు జగజీవన్ రామ్ గారి చిత్రపటానికి సిపిఎం నాయకులు జి.దానియేల్ పూలమాలవేసి నివాళులు తెలియచేశారు,ఆనంతరం సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ భారత ఉపప్రధానిగా,కార్మికశాఖ మంత్రిగా తన సేవలని భారతదేశ ప్రజలుకోసం, వెనకబడినా దళితులు కోసం ఉపయోగించినా మహోన్నత వ్యక్తి,33సం రాలు పాటు పార్లమెంట్ సభ్యులుగా ప్రజాసమస్యలపై పూర్తి అవగాహనతో ముందుకు నడిచినా నేత,స్వాతంత్ర్య ఉద్యమంలో ఉండి జాతీయ నేతగా గుర్తింపుపొందారు.నేడు దేశంలో బాబు జగజీవన్ రామ్ స్ఫూర్తితో సామాజిక సమస్యలు మీద,సామాజిక, అభ్యదయ ఉద్యమకారలు ఐక్యంగా ముందుకు రావాలని అన్నారు,రాజ్యాంగ హక్కులపై జరిగే దాడి మరియు రిజర్వేషన్లుకు ఇబ్బంది కలిగించే, ప్రవేటికరణ విధానాలు మీద జరిగే పోరాటాలో ప్రజలంతా ముందుకు రావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం,కెవిపిఎస్ ఇతర ప్రజాసంఘాలు నేతలు బి.నాగరాజు,కె.ఆశ్విరాదం, డి.బాబురావు, కె.చిట్టీబాబు, ఏం.వెంకటేశ్వరరావు, బి.అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు...

## డా.బాబు జగ్జీవన్ రాయ్ కు నివాళులర్పించిన సిపిఐ నాయకులు.



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా పొన్నూరులో పట్టణంలోని బాబు జగ్జీవన్ రాయ్ విగ్రహానికి సిపిఐ నాయకులు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు,, నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చండి ????
## ఉచిత బస్ ప్రయాణం ఎప్పుడు ?????

పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని మహిళా సమాఖ్య సమావేశం సాగరపాలెం లో నిర్వహించడం జరిగినది.ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు అనేక వాగ్దానాలు చేసి అధికారం చేపట్టడం జరిగిందని ఆ చేసిన వాగ్దానాలు మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణము, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1,500 రూపాయలు చొప్పున అందిస్తామని, తల్లికి వందనం లాంటి వాగ్దానాలు అమలు చేయటం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని దుయ్యబట్టారు.అలానే పల్లెలలో మూడు సెంట్ల స్థలాలు, పట్టణాలలో రెండు సెట్ల స్థలాలు ఇచ్చి గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ విజయలక్ష్మి విజయ సాంబ మల్లేశ్వరి శారద కోటేశ్వరి దుర్గ శంకరమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు : పెదకాకాని మహిళా సమాఖ్య సమావేశం సాగరపాలెం లో నిర్వహించడం జరిగినది.ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు అనేక వాగ్దానాలు చేసి అధికారం చేపట్టడం జరిగిందని ఆ చేసిన వాగ్దానాలు మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణము, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1,500 రూపాయలు చొప్పున అందిస్తామని, తల్లికి వందనం లాంటి వాగ్దానాలు అమలు చేయటం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని దుయ్యబట్టారు.అలానే పల్లెలలో మూడు సెంట్ల స్థలాలు, పట్టణాలలో రెండు సెట్ల స్థలాలు ఇచ్చి గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ విజయలక్ష్మి విజయ సాంబ మల్లేశ్వరి శారద కోటేశ్వరి దుర్గ శంకరమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు

## మురు మూరుదళిత వాడలో పిచ్చికుక్కల దాడికి ఇద్దరికీ తీవ్ర గాయాలు....- స్థానిక కాలనీ ప్రజలు...





రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 05. అంతర్గాం మండలం మురుమూరు దళిత వాడలో గత రెండు రోజులుగా పిచ్చి కుక్కలు వాడల్లో సంచరించి, జీడీకంటి నరసయ్య కుమారుడు మూడు సంవత్సరాల బాబు, పూల్లూరు మల్లయ్య అనే 60 సంవత్సరాలు గల వ్యక్తులపై పిచ్చి కుక్కలు దాడి చేసి తీవ్ర గాయాలకు గురి చేయడం జరిగింది. వీరిని వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని గత రెండు రోజులుగా వాడల్లోని ప్రజలు భయాందోళనకు గురై, ఎవరు కూడా ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండటం జరుగుతుందని, తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామంలోని పిచ్చికుక్కల నుండి విముక్తి కలిగించాలని స్థానిక దళితవాడలోని ప్రజలు వారి ఆవేదనను వ్యక్తం చేశారు.

## దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం....

రామగుండం కమీషనరేట్ లో ఘనంగా బాబూ జగ్జీవన్ రాం 118వ. జయంతి వేడుకలు...-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా...





రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 05. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 118వ. జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమీషనరేటులో ఘనంగా జరిగాయి.రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని, గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని అన్నారు.జగ్జీవన్?రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని అన్నారు. మనం అందరం కలిసి పని చేసి సమాజం ,రాష్ట్రం అభివృద్ధి ఉంటుందని మహనీయుల ఆశయాలను మనమందరం ముందుకు తీసుకపోవాలని, ముఖ్యంగా యూనిఫాం సర్వీస్ల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు ఎందుకంటే బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేకమైన గౌరవం ఇవ్వడం జరిగినది, అందరిని యుద్ధంలో భారత రక్షణ కోసం భాగస్వాములను చేశారు. ముఖ్యంగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు.ఈ కార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు ,ఎ ఆర్ ఎసిపి ప్రతాప్ , ఇన్స్పెక్టర్ లు సతీష్ ,ప్రేం, శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్ , శ్రీనివాస్ , మల్లేశం ,ఆర్ ఎస్ ఐ విశ్వజా , సిసి హరీష్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : దళితుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు బాబు జగజీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని వైఎస్ఆర్సిపి నాయకులు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ కుమార్ అన్నారు శనివారం స్థానిక18 వ వార్డులోగల మహనీయులు స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. దేశ మాజీ ఉప ప్రధాని డా!! బాబు జగ్జీవన్ రామ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ చేసి ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలల తో నివాళులు అర్పించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 సంవత్సరాల వయసులోనే ఎమ్మెల్సీగా పదవులు చేపట్టి అంచెలంచెలుగా దేశంలో అనేక పదవులు అలంకరించి ఆ పదవులకే వన్నెతెచ్చారన్నారు వ్యవసాయ శాఖ మంత్రిగా రక్షణ శాఖ మంత్రిగా ఉప ప్రధానిగా అనేక పదవులు ఆయనను వరించే ఆయన హయాంలో భారత దేశానికి పాకిస్తాన్ కు యుద్ధం ప్రారంభమైతే ఆయన చాకచక్యంగా వ్యవహరించి యుద్ధాన్ని అణిచివేయడం జరిగిందన్నారు అదే సమయంలో బంగ్లాదేశ్ ఏర్పడటం జరిగిందన్నారు కార్మిక శాఖ మంత్రిగా పనిచేసే అనేక సంస్థల నాయకులు తీసుకువచ్చారన్నారు వారిని స్మరించుకోవడం ముదావహం అన్నారుఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు చదలవాడ శ్రీనివాసరావు గారు, రేపల్లె పట్టణ వైయస్సార్సీపి కన్వీనర్ కరేటి శేషగిరిరావు ,రేపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ , జిల్లా అధికార ప్రతినిధి కర్రీ వెంకట కృష్ణారెడ్డి చిమటా బాలాజీ , రత్నాకర్ , చందోలు కోటేశ్వరరావు , దున్నా రాంబాబు , విజయానంద్ , పంతగాని రమేష్ , డాక్టర్ అతీక్ ఖుర్దుస్ లియాకత్ భాషా, గౌస్, రేపల్లె నియోజకవర్గ మహిళా కన్వీనర్ నాగలక్ష్మి , రేపల్లె నియోజకవర్గం అధ్యక్షురాలు నాగలక్ష్మి , సజ్జా పద్మ , శివ శేషు గ, హేమంత్ , మరియు 18 వ వార్డు పెద్దలు పాల్గొనడం జరిగినది...

# జగ్జీవన్ రామ్, అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగాన్ని అమలు చేయడమే ప్రభుత్వ సంకల్పం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్....

### దళితులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా వడ్డేపల్లి రామచందర్ నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 05. దళిత బహుజన వర్గాలకు రాజ్యాధికారం రావాలన్నదే జగ్జీవన్ రామ్, అంబేద్కర్ ఆశయమని దానిని అమలు చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం జగ్జీవన్ రామ్ అంబేద్కర్ సంకల్పాన్ని సంవిధానాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. భారత మాజీ ప్రధాని దివంగత జగ్జీవన్ రామ్ 118వ. జయంతి సందర్భంగా శనివారం గోదావరిఖని పట్టణం లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కోఆర్డినేషన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ లు ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళు లర్పించి , కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడాతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. దళిత బహుజన వర్గాలకు రాజ్యాధికారం రావాలన్నదే బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ కలలు కన్నారని, వారి ఆశయాలను కొనసాగించేందుకు బాబు జగ్జీవన్ రావ్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంవిధాన సంకల్పం కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనునిత్యం దళిత బహుజన వర్గాల కోసం అనగారిన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అధికారం కోసం కాకుండా అనార్తుల అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి తపిస్తున్నారని అన్నారు.25 సంవత్సరాల కాలంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ప్రస్తుతం తాను ఎమ్మెల్యేగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని,



అందుకు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.నేషనల్ గని కార్మిక సంఘం ఆర్జీవన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, ఎస్సీ ఎస్టీ



ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ మాట్లాడాతూ, భారత రాజ్యాంగాన్ని రాసింది బాబాసాహెబ్ అంబేద్కర్ అయితే దాని అమలు కోసం నిరంతరం శ్రమించిన మహోన్నతుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అనగారిన వర్గాల ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దళితులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా వెల్లడించారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సీఐ ఇంద్రసేనారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, తెలంగాణ బొగ్గు అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పులిమోహన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శులు మంతెన లింగయ్య, ఇరుగురాల కిష్టయ్య, జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్, దుబాసి బొందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారం శ్రీనివాస్, అడ్డాల రామస్వామి, గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్, తాళ్లపల్లి యుగంధర్, బి ఆర్ ఎస్ నాయకులు నీరటి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకం : ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ( జనం రిపోర్టర్ ) : వైయస్ఆర్ సీపీ కేంద్రకార్యాలయం లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకల కుపూలమాలలు వేసి నివాళులర్పించిన వైయస్ఆర్ సిపి నాయకులు.స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్



జీవితం స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. శనివారం తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం లో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమ నేత, సంస్కరణవాది బాబూ జగ్జీవన్ రామ్ అని, పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. దేశంలో ప్రతిఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేద దళిత కుటుంబంలో పుట్టి దళితుల హక్కుల సాధనకు అవిరామ కృషి చేసిన సంఘ సంస్కర్త, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అణగారిన ప్రజలకు సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రులు, ఎమ్మెల్యే లు, వివిధ విభాగల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి, విద్యార్థినులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు.





ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ( జనం రిపోర్టర్ ) : చందర్లపాడు మండలం, ముప్పాళ్ల గ్రామం లోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు, అనంతరం డార్మెటరీని పరిశీలించారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి

### సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై నా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : నవాబ్ పేట్ మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు డి ఆనందం,పిఎసి చైర్మన్ పోలీస్ రామిరెడ్డి, నవాబుపేట్ ఎస్సై అరుణ్ కుమార్, భారతరత్న దళిత అవార్డు గ్రహీత బి శివకుమార్, ఎన్ జాన్, గేట్ వన్ పల్లి మాజీ సర్పంచ్ రత్నం, కడిచర్ల రామచంద్రయ్య, మీనాపల్లి కలాన్ ఏసుదాస్, ముబారక్పూర్ చంద్రం, తిమ్మారెడ్డిపల్లి నర్సింలు, సీనియర్ జర్నలిస్టు ఎన్ చంద్రశేఖర్, మామిడి మాజీ సర్పంచ్ దేవయ్య, ఈశ్వర్, చిట్టి గీద్ద గణపురం పద్మారావు, శాంతి కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మగల రామచంద్రి, నవాబుపేట్ మండల వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు, యువజన నాయకులు ప్రజాప్రతినిధులు, మాజీప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖలే భారత కమ్యూనిస్టు పార్టీకి పట్టుకొమ్మ లు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి వర్గపోరాటాలను తీవ్రతరం చేసి దోపిడీ పాలకవర్గాలను రాజ్యాధికారం నుండి తరిమి కొట్టడానికి గ్రామ శాఖలేపునాదిగాపనిచేస్తాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పేర్కొన్నారు.శనివారం రోజున హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామ శాఖ మహాసభ గిన్నారపు రాజు అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతమే ఆయుధంగా శ్రామిక వర్గ పార్టీగా దోపిడి పీడన వివక్షత, అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించిందన్నారు. నిజాలను నిగ్గు తేలి స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం శ్రామిక ప్రజల హక్కుల కోసం దేశ పురోగతి కోసం అనన్యమైన త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు.నిర్బంధాలను ఎదుర్కొని, నిషేధాలకు గురై లాఠీచార్జులు ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపి ఉజ్వల పోరాటాలను నిర్మించి శ్రామిక వర్గ ప్రజల్ని విప్లవోద్యమం వైపు నడిపించిన పార్టీ అన్నారు.ఈ నేపథ్యంలో 2025 మే 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభలు హసన్ పర్తి మండలకేంద్రంలోనిర్వహించడం జరుగుతుందని,సభల విజయవంతానికి విరివిగా విరాళాలుఅందించిసహకరించాలని పిలుపునిచ్చారు అనంతరం బికేఎంయు జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి సిపిఐ జెండా ఎగురవేసి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకత్వాన దేశమంతా భూ పోరాటాలు నిర్వహించి దున్నేవానికే భూమి కావాలని ఉద్యమాలను నిర్మించి లక్షలాది ఎకరాల భూములను భూమిలేని పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకురావడంలో సిపిఐ పాత్ర క్రియాశీలకమైనది అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేసి రైతాంగానికి మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేసినారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ దళిత బహుజనులకి రాజ్యాంగం అందించిన హక్కులను కాపాడుకొనుటకు శ్రామిక వర్గ పోరాటాలతో సామాజిక న్యాయ పోరాట శక్తులు ఐక్య పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. హసన్ పర్తి మండలం సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ శాఖలు ఏర్పాటు చేసి 100 సంవత్సరాల ఉత్సాహాలను ఘనంగా నిర్వహించిజిల్లామహాసభలకు సన్నద్ధం అవుదామని తెలిపారు.అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అనంతసాగర్ గ్రామ శాఖ కార్యదర్శిగా గిన్నారపు రాజు, సహాయ కార్యదర్శులుగా మంద రమేష్, రేణి కుంట్ల రమేష్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ గణేష్, ఓ సురేష్,ఎన్. శ్రీనాథ్,ఏ.కొమురెల్లి,ఏ.నరేష్, జి.రాజు,సిహెచ్ సమ్మయ్య, సిహెచ్ ఆరోగ్యంను ఎన్నుకొనడం జరిగినది. కమిటీ సభ్యులుగా సురేష్, చిన్ని, శ్రావణ్, రాజయ్య, రవి, కవిత, శాంతాలను ఏకగ్రీవంగా ఎన్నుకొనడం జరిగినది.

## రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు



రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : సత్యం, ధర్మం, న్యాయం అనే శ్రీరాముని ఆశయాలు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని మనసారా కోరుకుంటున్నాను అనిరాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ తెలియజేశారు శనివారం ఆయన మాట్లాడుతూ రామనామ స్మరణతో అందరి జీవితం పునీతం కావాలని, శ్రీరాముని అశీస్సులు అందరికీ తోడుండాలని కోరుకుంటున్నానుఅని అన్నారు ఈ శ్రీరామ నవమి మీ ఇళ్లలోని అందరికీ సుఖసంతోషాలను, ఆరోగ్యాన్ని అందించాలని, శ్రీరామ చంద్రమూర్తి దయ అందరి కుటుంబాలపై ఉండాలని అకాంక్షిస్తున్నాను. శ్రీరాముడి మాదిరే మా అధినేత చంద్రబాబు నాయకత్వంలో మా కూటమి ప్రభుత్వం దర్మబద్ద పాలన అందిస్తుందని హామీ ఇస్తున్నాను.

## అల్లిగూడెం క్రికెట్ టోర్నమెంట్ కు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్10000 వితరణ.



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : చింతూరుమండలంలోని పే గ పంచాయతీ అల్లిగూడెం లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న కమిటీ తునికి సత్యం, రఘు లకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్టి ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ శుక్రవారం పదివేల రూపాయలను అందజేశారు. ఈ క్రీడలు మండలంలోని అల్లిగూడెం వర్సెస్ నరసింగ పేట, తుమ్మల మరియు రేసు టీం, ఏడుగురాళ్లపల్లి, వంక గూడెం, గోరం గుంపు బొడ్డుగూడెం, ఏడుగురాళ్లపల్లి, జగ్గవరం, వేక వారి గూడెం ,లగం టీం, కాటుకపల్లి నరసింగ పేట, మద్ది గూడెం సురకుంట గ్రామాల చెందిన క్రికెట్ క్రీడాకారులు పాల్గొంటున్నారని మొదటి బహుమతి 15 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి ఎనిమిది వేల రూపాయలు గా ప్రకటించారు. తెలుగుదేశం జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో మరియు జెకె సిటీ సౌజన్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడల్లో పాల్గొను వారు ఎంట్రీ ఫీజు 1300 రూపాయలు చెల్లించాలని 8500 453280,.. 630 250 5464 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## చిల్కా విజయ్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం.



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : సంఘసంస్కర్త ,భారత దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ 118 వ జయంతి సందర్భంగా పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఎమ్మార్పీఎస్ నాయకుడు చిల్కా విజయ్ , 12,20 వార్డు ఎమ్మార్పీఎస్ యువత ఆధ్వర్యంలో శనివారం అన్నా క్యాంటీన్లో పేదలకు ఉదయం ,సాయంత్రం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెదేపా ఎమ్మార్పీఎస్ నాయకుడు చిల్కా విజయ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన జీవితం ఆదర్శంగా తీసుకొని ముమ్ముందు అనేక సేవా కార్యక్రమాలను ఎమ్మార్పీఎస్ యువత తలపెట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మార్పీఎస్ నాయకులు, యువత పాల్గొన్నారు.

## సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన యోధుడు, దళితుల అభ్యున్నతికై కృషి చేసిన ప్రముఖ సంఘసంస్కర్త

### డా. బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతిని పురస్కరించుకొని నవాబుపేట మండలం బస్టాండ్ ఆవరణలో డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య..!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : నవాబు పెట్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బాబు జగజీవన్ రావు 117వ జయంతి పురస్కరించుకొని బస్టాండ్ ఆవరణలో ఉన్న బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి ఘనంగా పూలమానులతో సత్కరించారు. నవాబుపేట మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆనందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వివిధ గ్రామాల యువజన సంఘాల నాయకులు వివిధ పార్టీ ల అధ్యక్షులు నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుకాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇక్బాల్, నవాబుపేట మండల అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు బి శివరాజ్, కోశాధికారి ఎన్ జానీ, ముబారక్పూర్ జామన్ చంద్రం, గుమామిడి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్రి, చిటిగిద్ద గ్రామానికి చెందిన గణపురం పద్మారావు, గేట్ వనంపల్లి మాజీ సర్పంచి ఎం రత్నం, కట్ చిల్ల రామచంద్రయ్య, మామిడి మాజీ సర్పంచ్ దేవయ్య, ఈశ్వర్, మాదిరెడ్డిపల్లి శ్యామ్, మేనపల్లి కలాం ఏసుదాస్, కావలి అంజయ్య, మండల్ సీనియర్ నాయకుడు ఎం యాదగిరి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కరణం రఘు, సీనియర్ నాయకులు ఆనందం,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శివ ప్రసాద్, నరసింహారెడ్డి,మహేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్, పులుమద్ది రాములు, మల్లేశం,పాల్గొన్నారు.




# దేశానికి మార్గదర్శకులైన నలుగురైదుగురు నాయకుల్లో సీఎం చంద్రబాబు ఒకరు : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

: ప్రజావేదిక నిర్వహించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు

: సామాజిక న్యాయం చేయటమే సీఎం చంద్రబాబు ధ్యేయం.

: బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ బాటలో తెలుగుదేశంపార్టీ.

: రాష్టానికి సీ.బి.ఎన్. పేరే ఒక బ్రాండ్

: సీఎం చంద్రబాబు ఇచ్చిన కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త వుండాలనే నినాదం ఒక విప్లవం




ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్ 5 : ( జనం రిపోర్టర్ ) : కాలానుగుణంగా పరిశ్రమల్లో రాబోయే మార్పులను ముందుగానే గమనించి , తన ఆలోచనల్లో 20 సంవత్సరాలు ముందు వుంటూ వాటిని అందిపుచ్చుకుని అభివృద్ధి పరంగా ఒక విప్లవం తీసుకువచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశానికి మార్గదర్శకులైన నలుగురైదుగురు నాయకుల్లో ఒకరని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కొనియాడారు.నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే తంగిరాలసౌమ్య, మంత్రులు వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, డోలా బాలావీరాంజనేయ స్వామి, కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు.కలెక్టర్ లక్ష్మీశ సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎస్సీ నియోజకవర్గమైన నందిగామ ముప్పాళ్ల గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతులు తెలిపారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ నడుస్తుందన్నారు. సామాజిక న్యాయం చేయటమే సీఎం చంద్రబాబు ధ్యేయమన్నారు. అంబేద్కర్ పే బ్యాక్ సోసైటీ నినాదం స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాలకు ఆసరా వుండేందుకు పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన 20 సంవత్సరాల కంటే ముందు వుండేదనటానికి ఐటి విప్లవం ఒక ఉదాహరణ అన్నారు. విజన్ 2020 ఫలాలు అనుభవించన వాడిలో తాను ఒక్కడ్ని అని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. హైదరాబాద్ లో ఐటి పరిశ్రమలు,ఫార్మా ఇండస్ట్రీ, కనస్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్ చేయటంతో పాటు , స్పోర్ట్స్ విలేజ్ నిర్మించి అభివృద్ధి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువకులు సాఫ్ట్ వేర్ రంగం వైపు అడుగులు వేయటానికి ఆనాటి చంద్రబాబు ఆలోచనే కారణమన్నారు.ఎపిలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. తాము సీఎం చంద్రబాబు కి వారసులుగా ప్రజాసేవ చేయటాన్నిగర్వంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త వుండాలని ఇచ్చిన నినాదం ఒక విప్లవం తీసుకువచ్చిందన్నారు. ప్రజలు ఎంటర్ ప్రెన్యూర్స్ గా తయారు అయ్యేందుకు ముందడుగు వేశారని చెప్పారు.వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర ఏ2047 సాధనలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి అమోఘమంటూ కొనియాడారు. ప్రజల సహకారంతో స్వర్ణాంధ్ర 2047 సాధన 2035 కల్లా సాధ్యపడుతుందని, అప్పటి కల్లా ఎపి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా మారుతుందనే నమ్మకం వుందన్నారు.రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా చేయాలనే ఆలోచనలు, పీ4 కార్యక్రమాలతో ఎపికి అభివృద్ధికి ఎలాంటి డోకా లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ కి ఏ బ్రాండ్ లేకపోయినా బ్రాండ్ సిబిఎన్ వుందని గర్వంగా చెప్పుకుంటామన్నారు. తెలుగుదేశం పార్టీకి నందిగామ నియోజకవర్గం బాగా కలిసొచ్చే నియోజకవర్గమన్నారు. నందిగామ నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబును ఎంపి కేశినేని శివనాథ్ కోరారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ. జయంతి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :హనుమకొండ అంబేద్కర్ భవన్ నందు షెడ్యూల్ కులాలు అభివృద్ధి శాఖ హనుమకొండ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు హనుమకొండ డిసిసి అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీస్ ఖాన్ తో కలిసిపాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుతొలుత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు మరియు దళిత, గిరిజన సంఘాల నాయకులుఅనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూగొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు దేశస్వాతంత్ర్యసమరయోధుడు,సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప



ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు.దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు బాబూజీ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని,కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.తనజీవితమతా కూడాఅంటరానితనం,అసమానతలకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారని తెలిపారుఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి,ఆర్డీవో వాసు చంద్ర,ప్రజాప్రతినిధులు, దళిత,గిరిజన,వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఘన స్వాగతం పలికిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్) : ముప్పాళ్ళ గ్రామం, ఏప్రిల్ 5 : చందర్లపాడు మండలం, ముప్పాళ్ల గ్రామంలో బాబు బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు, ప్రజా వేదిక కార్యక్రమం లో పాల్గొనటానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఘన స్వాగతం పలికిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ,ఎంపీ కేశినేని చిన్ని , మాజీ మంత్రి దేవినేని ఉమా , హెూం శాఖ మంత్రి అనిత , ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, నెట్టెం రఘురాం, మంత్రి కొల్లు రవీంద్ర ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## భౌతికంగా మన నుండి దూరమైన వారి పేరుపై చేసే సామాజిక సేవా కార్యక్రమాలే.. మనం వారికర్పించే నిజమైన నివాళులు....





రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 05. భౌతికంగా మన నుండి దూరమైన వారి పేరుపై చేసే సామాజిక సేవా కార్యక్రమాలే.. మనం వారికర్పించే నిజమైన నివాళు లని పలువురు పేర్కొన్నారు. ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి, ప్రజానాట్యమండలి బాధ్యులు, ఇప్టా జాతీయ సమితి నాయకులు కే.స్వామి సతీమణి కీ.శే. అరుణ 6వ. వర్ధంతిని పురస్కరించుకొనిజ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శనివారం స్థానిక బస్ స్టాండ్ సమీపంలో నగరపాలకసంస్థ మెప్మా నిర్వహిస్తున్న ప్రగతి నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి స్వామి, వారి కుటుంబ సభ్యులు బియ్యం, నిత్యవసర సరుకుల కోసం ఏఐటీయూసీ నాయకులు ఆరెల్లి పోషం వెయ్యి రూపాయల నగదును అందజేసిపిల్లలకు బిస్కెట్లు పంచారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సహచరిని కోల్పోయిన పుట్టెడు దుఃఖంలోనూ ఆమె వర్ధంతిని పురస్కరించుకొని అనాథలు, వృద్ధుల ఆశ్రమాలలో ప్రతియేటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్వామి అభినందనీయుడన్నారు. ఇదే స్ఫూర్తితో తమ పుట్టిన రోజు, పెళ్ళి రోజు, ఆత్మీయుల వర్ధంతిని పురస్కరించుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్వామి సహధర్మచారిణిగా అరుణ పరోక్షంగా పార్టీకి అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. స్వామి మాట్లాడుతూ.. తన భాగస్వామిని కోల్పోవడం పూడ్చలేని లోటయినా తన కుటుంబ సభ్యులు చూపుతున్న ఆదరణతోనే తాను మామూలు మనిషిని కాగలిగానన్నారు. అరుణ ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కే.స్వామి కుటుంబ సభ్యులు ప్రదీప్, కోమలత, సామవేదమణి, వరుణామృత, జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వాహకులు, సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, ఏఐటీయూసీ నాయకులు మాదన మహేష్, గండి ప్రసాద్, గొడిసెల నరేష్, ప్రజానాట్యమండలి నాయకులు కన్నం లక్ష్మీనారాయణ, ప్రముఖ కళాకారులు మేజిక్ రాజా, పి. చంద్రపాల్, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..







పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకుని ఒకటవ తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు ఏజీఎం దాసం శివ నాగరాజు ,ప్రిన్సిపల్ భార్గవి దేవి మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ఏజీఎం శివ నాగరాజు మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో ప్రైమరీ తరగతి నుండి పదోతరగతి వరకు ఉత్తమ శిక్షణతో పాటు క్రమశిక్షణ అందిస్తామని పేర్కొన్నారు.పోటీ పరీక్షలకు దీటుగా విద్యాసనాభివృద్ధి నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటమే నారాయణ కర్తవ్యమని అన్నారు. విద్యార్థులకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల రావు, బేబీ రాణి ,ప్రతిభ , అధ్యాపకేతర సిబ్బంది,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మే 20న. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి....

### -జిల్లా కార్మిక సంఘాల పిలుపు....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 05. మే 20 నా దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయడానికి పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల సంయుక్త సమావేశం శనివారం గోదావరిఖని సిఐటియు ఆఫీసులో కామ్రేడ్ కట్ట విశ్వనాథ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఎఐటియుసి,సిఐటియూ, టియుసిఐ, ఐఎఫ్టియు, ఐఎఫ్టియు నాయకులు కడారి సునిల్, ఎరవెల్లి ముత్యం రావు, తోకల రమేష్,కె.విశ్వనాథ్, చిలుక శంకర్ లు మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారన్నారని, కార్మికుల హక్కుల, చట్టాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ కార్మికులను బానిసలుగా చేస్తున్నారని అన్నారు. 44 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లుగా తీసుకువచ్చి ఏప్రిల్ నెల నుండి అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. వీటిని అడ్డుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. దేశ సంపదను విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు,కార్పొరేట్ వ్యక్తులకు ఇవ్వడానికి మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20వ.తేదీన దేశ వ్యాప్త సమ్మెకు అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు, ఫెడరేషన్లు పిలుపునిచ్చాయని అన్నారు.దానిలో భాగంగా ఏప్రిల్ 15వ. తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రాల్లో ఉన్న ప్రెస్ క్లబ్ లో కార్మిక సంఘాల జేఏసీ అధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని అందులో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్మిక సంఘ నాయకులు వేల్పుల కుమారస్వామి, శనిగరపు చెంద్ర శేకర్, కరీం, నెర్వట్ల నర్సయ్య, నరహరి రావు, రాజమోగిలి, రంగన్న, అశోక్, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## : నవాబుపేట మండల కేంద్రంలోని

### బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించిన నవాబుపేట్ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్) : నవాబుపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బాబు జగ్జీవన్ రావు 117వ జయంతి సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి నవాబుపేట్ మండల అంబేద్కర్ విద్యా సంఘం అధ్యక్షుడు ఆనందం ఆధ్వర్యంలో పూలమాలలు సమర్పించారు. ఆయన మాట్లాడుతూబాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రం నుంచి వెనుకబడిన వర్గాల నుంచి వచ్చారు వీరు స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త బాపూజీ గా ప్రసిద్ధి చెందారు 40 సంవత్సరాల పాటు భారత పార్లమెంటులో వివిధ రకాలైన మంత్రి పదవుల్లో కొనసాగుతూ ఉప ప్రధానిగా కూడ ఉంటూ విశిష్టమైన సేవలు అందించారు. నవాబుపేట్ మండల అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు శివరాజ్, మండల కోశాధికారి ఎన్ జానీ, గేట్ వనంపల్లి మాజీ సర్పంచ్ ఎం రత్నం, కర్చ్రలా రామచంద్రయ్య,భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయ సూత్రాలపై అధిక ప్రాధాన్యత ఇచ్చిన వారిలో వీరు కూడా ఉన్నారు కావున ఈ మహానీయుడికి ఘనమైన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్, పురుషోత్తం,జామ చంద్రం, మీనపల్లి కలాం మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, మండలం ప్రతినిధి సుధాకర్, బద్రి, ఎత్రాజ్ పల్లి మణికి రెడ్డి, పులుమామిడి గ్రామ కమిటీ అధ్యక్షులు సులి గే రాఘవేందర్, మండల మైనార్టీ అధ్యక్షులు అప్రోచ్ ఖాన్, పులుమామిడి గ్రామ మైనార్టీ అధ్యక్షులు అప్పు, భాగయ్య, లింగంపల్లి మల్లేష్, ఎత్తు రాజ్ పల్లి లింగం, వెంకట్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు, చిట్టి గిద్ద గోవర్ధన్, నాగేష్, వివిధ గ్రామాల యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామం ఎల్లాపూర్ లో ప్లాస్టిక్, కాలుష్యము మాదకద్రవ్యాల అవగాహన ర్యాలీ




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ శివారులోని ఎస్సార్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఐదవ రోజు సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో ఎస్సార్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.కె.రవీందర్ పర్యవేక్షణలోప్లాస్టిక్ ,కాలుష్యము మాదకద్రవ్యాల పై అవగాహన,స్వచ్ఛభారత్ వంటి అంశాలపై అవగాహన ర్యాలీనిఘనంగానిర్వహించారు.ఈ ర్యాలీలో సుమారు 212 మంది వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు గ్రామస్తులకు ప్లాస్టిక్ వినియోగము తగ్గించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని గ్రామంలో వాడ వాడ తిరుగుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం కోఆర్డినేటర్ రవీందర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల మనుషులకు వివిధ క్యాన్సర్లు, వివిధ రోగాలు, వస్తున్నాయని ప్రజలందరూ అనారోగ్య పాలవుతున్నారని ఈ ప్లాస్టిక్ వాడకం వలన మనుషులే కాకుండా నోరులేని మూగ జీవులు సైతం తిని వాటి జీర్ణ వ్యవస్థ దెబ్బతిని పశువులు కూడా చనిపోతున్నాయని అంతేకాకుండా ఈ ప్లాస్టిక్ భూమిలో తన జీవిత కాలాన్ని రెండు వేల సంవత్సరాల పాటు ఉంటుందని ఈ ప్లాస్టిక్ పొరలు పొరలుగా భూమిలో కలిసి భూమి పొరలు కూడా కలుషితం అవుతున్నాయి అంతేకాకుండా ఈ ప్లాస్టిక్ కారణంగా వర్షపు నీరు కూడా ఎక్కడ నిలవకుండా నేరుగా కాలువల ద్వారా చెరువుల ద్వారా సముద్రంలో కలిసిపోతున్నాయి అప్పుడు మనకు నీటి ఎద్దడి ఏర్పడుతూనే ఉంది మనం చూస్తూనే ఉన్నాం ఎందుకంటే ఈ ప్లాస్టిక్ మనం నిత్యం వాడడం వల్ల భూముల్లో కలిసి పొరలు పొరలుగా స్లాప్ లాగా మారి ఎక్కడ వర్షపు నీరు నిలవకుండా చేస్తున్నాయి ఇలా చెప్పుకుంటూ పోతే ప్లాస్టిక్ వలన ఎన్నో అనర్ధాలు మనుషులకే కాకుండా జంతువులకు పర్యావరణాన్ని కూడా దెబ్బతీస్తున్నాయని మనం తెలుసుకోవాలి కనుక మన జీవిత కాలంలో ప్లాస్టిక్ ని వాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు ఈ ర్యాలీ ద్వారా అవగాహన కలిగి రానున్న రోజుల్లో ప్లాస్టిక్ మరియు మాదకద్రవ్యాలు వాడకుండా దూరంగా ఉండాలని తెలియజేశారు

## కుల సంఘాల ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో ఘనంగా నివాళులు అర్పించిన దళిత నేతలు





గుంటూరు (జనం రిపోర్టర్) :గుంటూరు మార్కెట్ సెంటర్ లో గల బాబు జగజ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులర్పించిన దళిత నేతలు ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో తొలి ఉప ప్రధానిగా చేసినటువంటి బాబు జగ్జీవన్ రామ్ అనేక కేంద్రమంత్రి పదవులు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కష్టకాలంలో రక్షణ శాఖమంత్రి మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రిగా కార్మిక శాఖ మంత్రిగా ఆరోగ్య శాఖామంత్రిగా ఇలా అనేక శాఖల మంత్రి పదవులు చేసి తన 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని మనిషిగా ఒక దళిత బిడ్డగా విరోచతమైన పోరాటం చేసిన మాన్యశ్రీ బాబు జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు రాజ్యాంగానికి ఆమోద్య యొగ్య సమయంలో కూడా అంబేద్కర్ తో సమానంగా రాజ్యాంగాన్ని ఇంప్రూమెంట్ చేయడంలో ప్రధాన భూమిక పోషించినటువంటి నాయకుడిగా ఈరోజు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయి అంటే అది కేవలం బాబు జగజ్జీవన్ రావ్ అంబేద్కర్ వా లనే సాధ్యమవుతుందని కొనియాడారు రాజ్యాధికారం దిశగా ప్రతి ఒక్కరు అలాంటి స్ఫూర్తిని కొనసాగించాలని ప్రతి ఒక్కరు హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉండే వ్యక్తులలో బాబు జగజీవన్ రావ్ ఒకరిని కొని ఆడారు(ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, రాష్ట్ర కో - కన్వీనర్. కొమరాల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఇన్చార్జి.వలేటీ భూషణం మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి నీకు ్య.కొల్లిపర అరుణ్ మాదిగ, సిటి కన్వీనర్.శేషంబాబు మాదిగ, సీటి ప్రధాన కార్యదర్శి.సిద్దెలా ఇశ్రాయేలు మాదిగ,రూరల్ మండల అధ్యక్షులు.కొల్లిపర చక్రీ మాదిగ, పశ్చిమ నియోజకవర్గ యూత్ కార్యదర్శి.దళిత నాయకులు - డొక్కా జార్జి మాదిగ,పల్లె దేవదానం మాదిగ,కొలకలూరి సునీల్ మాదిగ,విజయకుమార్ మాదిగ,చమల్లమూడి అరుణ్ మాదిగ,కాకుమాను శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.)

## పూలే, అంబేద్కర్ జయంతోత్సవాలను ఆత్మ గౌరవ పోరాట దినాలుగా జరుపుకోవాలి.





పొన్నూరు(జనం రిపోర్టర్) : మహాత్మ జ్యోతి బాపూలే జయంతి (ఏప్రిల్ 11) నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) వరకు దళిత పీడిత కులాల ఆత్మగౌరవ పోరాట దినాలుగా పాటించాలని,ఆ మహనీయుల జయంతోత్సవాలను వాడవాడలా ఘనంగా జరుపుకోవాలని పిలుపు నిస్తూ కుల నిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పొన్నూరు పట్టణంలోని మానవ హక్కుల వేదిక కార్యాలయంలో కరపత్రాలను కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె కృష్ణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ లను కులచట్రంలో బిగించి ఉంచిన అగ్రకుల పాలకులు బిసి, దళిత నాయకులతో జయంతి కమిటీలు వేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుతూ ఆయా కులాల ప్రజలను మురిపిస్తున్నారని ఆరోపించారు.అదే సమయంలో తమ జీవిత కాలమంతా అగ్రకుల మనువాదానికి వారి దోపిడీ పీడనలకు అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవ కారులైన పూలే ,అంబేద్కర్ త్యాగాలను, సమసమాజం కోసం వారు చేసిన కృషిని కనుమరుగు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.పూలే, అంబేద్కర్ జయంతోత్సవాలను జరిపే హక్కు అగ్రకుల పాలకులకు లేదన్నారు.ఇంటికొక్క రూపాయి వేసుకొని మన ప్రియతమ నాయకుల జయంతోత్సవాలను వాడవాడలా ఘనంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో కె ఎన్ పి ఎస్ సభ్యులు తోడేటి శ్రీనివాస్,మన్నెం కిషోర్, కళాకారులు గంటా రాజేంద్ర, కొప్పుల విజయ్ కుమార్, న్యాయవాది బేతాళ ప్రకాష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదంలో ఎంపీడీకే అన్న కీలక పాత్ర జేజమ్మకు జేజేలు పలికిన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



నర్వ/ అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ (జనం రిపోర్టర్) : వక్ఫ్ సవరణబిల్లు ఆమోదంలో కీలకపాత్ర పోషించిన పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ అభినందనలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి.దేశ రాజకీయ చరిత్రలో కీలక ఘట్టం సుమారు 4నెలల పాటు తెలంగాణ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి జేపీసీకి రిపోర్ట్ ని అందచేసి,వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం వెనుక జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలు మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ కీలకపాత్ర పోషించారు.జేపీసీ సభ్యురాలిగా తెలంగాణ నుంచి మొత్తం 200 నుంచి 300 రిప్రజెంటేషన్స్ ఇప్పించిన ఏకైక నాయకురాలు అరుణమ్మ .దేశంలోనే వక్ఫ్ భూములున్న తెలంగాణ రాష్ట్రంలో వక్ఫ్ భూబాధితుల గోడును జేపీసీ కమిటీ దృష్టికి తీసుకెళ్లడంలో ఎంపీ డీకే అరుణమ్మ గారు తనదైన ముద్ర వేశారు.ముఖ్యంగా జహీరాబాద్, బోడుప్పల్, కొందుర్గ్, మహబూబ్ నగర్, ఖమ్మం, ఉప్పల్, రంగారెడ్డి, మేడ్చల్, కీసర, కొందుర్గ్, షాద్ నగర్ తోపాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో వక్ఫ్ భూముల పేరుతో జరుగుతున్న మోసాలను బయటకు తీసుకురావడంలో అరుణమ్మ తనదైన మార్క్ చూపించారు.వక్ఫ్ బాధితుల వ్యథలు వినేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలిగా పలు జిల్లాలలో క్షేత్రస్థాయి పర్యటనలు, సమావేశాలు పెట్టారు. జహీరాబాద్ లో సుమారు 2వేల మంది బాధిత రైతులతో సమావేశం బోడుప్పల్ లో సుమారు 1000మంది బాధితులతో సమావేశం క్షేత్రస్థాయిలో వక్ఫ్ సవరణపై తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ.. వక్ఫ్ చట్ట సవరణలపై ప్రజలకు అవగాహన పెంచడంలో డీకే అరుణమ్మ గ్రాండ్ సక్సెస్ అయ్యారు తెలంగాణలోని వక్ఫ్ బాధితులకు నేనున్నానంటూ అండగా నిలిచిన ఎంపీ డీకే అరుణమ్మ గారికి మక్తల్ నియోజకవర్గ ప్రభారీగా పనిచేసిన శ్రీ బొక్క బాల్ రెడ్డి గారితో కలిసి అభినందనలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి.అనంతరం గద్వాల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డీకే భరత్ సింహా రెడ్డి గారితో, ఎంపీ అరుణమ్మగారితో మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల గురించి సమగ్ర రిపోర్ట్ ని అందచేసి వాటిపైన ప్రత్యేక దృష్టిపెట్టాలని,ముఖ్యంగా విద్య, వైద్యం,రోడ్లు,వ్యవసాయం మెరుగు పడే విధంగా చూడాలని,చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వచ్చేవిదంగా పెట్టుబడి దారులతో మాట్లాడాలని ఈ సందర్భముగా వారితో కోరారు.

## నార్వల నుండి భారీ బైక్ ర్యాలీకి ఆహ్వానం.

నార్వల(జనం రిపోర్టర్) : విశ్వహిందూ పరిషత్ పిలుపుమేరకు శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం ఉదయం 9 గంటలకు అనంతపురంలోని జూనియర్ కాలేజీ నుండి భారీ బైక్ ర్యాలీ ప్రారంభమవుతుంది.ఈ కార్యక్రమానికి నార్వల నుండి హిందూ బంధువులందరూ తరలిరావాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు పిలుపునిచ్చారు. ఉదయం 8:00 గంటలకు నార్వల లోని తిక్కయ్య స్వామి గుడి రామాలయం నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై అనంతపురంకి చేరుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.వివరాలకు 9440839043 9493343964 9010775883

## వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



వనపర్తి జిల్లా ప్రతినిధి/ (జనం రిపోర్టర్) : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం వనపర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఏప్రిల్ 5వ తేదీ 2025 వనపర్తి జిల్లా కలెక్టర్ ఆవరణలో ఉన్న ఐ డి ఓ సి మీటింగ్ హాల్లో మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి వనపర్తి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ డిసిసిబి చైర్మన్ గౌరవనీయులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి , అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఈడి మల్లికార్జున జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీలు చైర్మన్ శ్రీ గట్టయ్య జిల్లాలోని పలు కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. జాతీయ మాలల ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతర కమిటీ వైస్ చైర్మన్ మాదారి భోజరాజు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గురించి ఆయన అణగారిన బడుగు బలహీన వర్గాల కొరకు చేసిన సేవలను కొనియాడారు.

## “నేడు” ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు.



పొన్నూరు (జనం రిపోర్టర్) : మానవుని జీవనశైలి లో వచ్చే మార్పులు వలన అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని వాటిని సులువుగా పరిష్కరించేందుకు క్రమమైన పద్ధతిలో అవగాహన కల్పించి దీర్ఘకాల వ్యాధులను కూడా సులువుగా నయం చేసే వివిధ పద్ధతులపై ఆదివారం గుంటూరు జిల్లా పాత పొన్నూరు లోని అంబేద్కర్ కాలనీ గోవతోటి అరుణ్ రావు గృహంలో (ఆపోజిట్ డా.కత్తి పద్మారావు ఇల్లు) ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కంటి వైద్య నిపుణులు బలిజేపల్లి జ్ఞాన సుందర్రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉబకాయం (అధిక బరువు), చెక్కెర వ్యాధి (షుగర్) ,రక్తపోటు ( బిపి ),థైరాయిడ్ ,కీళ్ల నొప్పులు, గర్భసంచి సమస్యలు, రోగనిరోధక శక్తి తగ్గటం, గ్యాస్, త్రేపులు ,మలబద్ధకం తదితర సమస్యలపై అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఉచిత అవగాహన కార్యక్రమం నిర్వహించబడునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ జ్ఞాన సుందర రావు కోరారు.

## సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు తెలిపారు.

మానవ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని ఉద్ఘాటించారు.

: ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.





ఎన్టీఆర్ జిల్లా, ముప్పాళ్ళ, (జనం రిపోర్టర్) : భారత మాజీ ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ఏపీ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.ఇవాళ (శనివారం) ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటించారు.జిల్లా మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, అధికార యంత్రాంగం మరియు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలసి ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీ4లో ‘మార్గదర్శి–బంగారు కుటుంబం’ కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి ఆలోచనా విధానంలో మార్పు రావాలని సీఎం చంద్రబాబు సూచించారు.సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అన్నారు. మానవ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. పీ4లో భాగంగా ‘మార్గదర్శి–బంగారు కుటుంబం’ కింద.. ఏపీలో 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశామని ప్రకటించారు.దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.దీపం–2 కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చానని గుర్తుచేశారు. ఆర్థికంగా పైకి ఎదిగిన వారు.. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయపడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన అవకాశాల కోసమే పీ4 విధానమని స్పష్టంచేశారు. గతంలో పీ3 విధానం వల్ల రోడ్లను బాగుచేసుకున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. తమది మానవతా దృక్పథంతో పనిచేసే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు.ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జనాభా పెరుగుదల అత్యంత ముఖ్యమని చెప్పారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని తెలిపారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. దేశంలో రెండోతరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని చెప్పారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుపడుతుందన్నారు. ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచుతామని అన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని అన్నారు. అప్పట్లో కుటుంబ నియంత్రణ పాటించమన్నామని గుర్తుచేశారు. ఇప్పుడు దేశంలో జనాభా పెరుగుదల అవసరమని తెలిపారు. లేకుంటే భవిష్యత్‌లో వృద్ధుల సంఖ్య పెరిగిపోతుందని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇదే సమస్యగా మారిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

